# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 127 | మంగళవారం 06-05 -2025 | పేజీలు : 12 | వెల - 3


## లిక్కర్ స్కాంలో దిలీప్ త్రిపాత్రాభినయం

కమీషన్లు, ఆర్డర్లు, మనీలాండరింగ్

మూడింట్లోనూ చక్రం తిప్పారు: సిట్

రాజ్ కసిరెడ్డి కలెక్షన్ టీమ్‌కు కెప్టెన్ ఈయనే

విదేశాలకు పారిపోతుంటే అరెస్టు చేశాం

తదుపరి దర్యాప్తు కోసం ఆయన్ను

పూర్తిస్థాయిలో విచారించాలి

ఈ స్కాం విలువ ఇప్పటికే 3.5 వేల కోట్లు

రిమాండ్ రిపోర్టులో సిట్ వెల్లడి






రైతన్నలకు తీపికబురు. పంట సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. 'అన్నదాత సుఖీభవ' పేరుతో అర్హులైన కర్షకులకు రూ.20వేల ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయబోతోంది. ఎన్నికలకు ముందు టీడీపీ కూటమి అన్నివర్గాలకు మేలుచేసే మేనిఫెస్టోను విడుదల చేసింది. అందులో ప్రకటించిన పలు పథకాలను ఒక్కొక్కటిగా ఇప్పటికే అమలు చేస్తోంది. తాజాగా అన్నదాత సుఖీభవను ఈ నెలలో అందించనుంది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. అవి సోమవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు చేరాయి. లబ్ధిదారుల జాబితాను ఈనెల 20వతేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అందులో స్పష్టం చేసింది. జిల్లాలో సుమారు 2.5లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది.


వివరాలు 2లో


ఈనెలలోనే సుఖీభవ

2.50 లక్షల మందికి లబ్ధి

మూడు విడతల్లో ఒక్కొక్కరికి

రూ.20వేలు

కౌలు రైతులకూ వర్తింపు

ప్రభుత్వం మార్గదర్శకాలు

అమలులోకి మరో కీలక

ఎన్నికల వాగ్దానం

## సింహాచలం ఘటనలో ఏడుగురు అధికారులపై వేటు



సింహాచలం ఆలయంలో గోడ కూలి ఏడుగురు మృతి

ఈ ఘటనపై ప్రభుత్వ చర్యలు

త్రిసభ్య కమిటీ నివేదిక ఆధారంగా బాధ్యుల గుర్తింపు

దేవాదాయ, పర్యాటక శాఖలకు చెందిన 7 అధికారుల సస్పెన్షన్

కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశం


2లో




## వేటు మొదలైంది!

వైద్యశాఖ ఉద్యోగుల్లో అలజడి

ఐఫోన్‌లో ముఖహాజరును ట్యాంపరింగ్ చేసిన

వారిపై హెల్త్ డైరెక్టర్ ఆగ్రహం

కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని ఆదేశం

ఇద్దరు మెడికల్ ఆఫీసర్లపై చర్యలు

రెగ్యులర్ వారికి సంజాయిషీ నోటీసులు


2లో


జిల్లా వైద్యారోగ్యశాఖలో ముఖహాజరును ఐఫోన్ ద్వారా ట్యాంపరింగ్ చేసిన కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని ఆశాఖ డైరెక్టర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 4న 'ముఖహాజరు మాయా జాలం.. విధులకు ఎగనామం' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంతో వైద్యశాఖలో అలజడి రేగింది. అక్రమాలకు పాల్పడ్డ ఉద్యోగులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజలకు

## జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో కనిపించని డిప్యూటీ సీఎం ఫోటో..


2లో


జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ప్రోటోకాల్

పాటించని రవాణా శాఖ అధికారులు..

డిటివో కార్యాలయంలో కనిపించని (డీసీఎం) డిప్యూటీ


సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో..

నంద్యాల జనసేనకు ప్రాతినిధ్యం కరువైందా.??

అధికారులంతా బీజేపీ, టీడీపీకి వత్తాసు పలుకుతున్నారా..!

రాజకీయంగా నంద్యాలలో జనసేనకు ప్రాతినిధ్యం

లేదనడానికి ఇదే నిదర్శనమా.?



నంద్యాల బ్యూరో. మే 05 . పల్లె వెలుగు

నంద్యాల జిల్లా కేంద్రంలోని రవాణా కార్యాలయంలోని అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం పైన సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. అధికారులంతా కేవలం భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీకి వత్తాసు పలుకుతున్నారా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.! నంద్యాలలోని జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో

## మెగా డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

జూన్ 6 నుంచి మెగా డీఎస్సీ: పకడ్బందీ

ఏర్పాట్లకు మంత్రి లోకేశ్ ఆదేశం

జీవో 117కు ప్రత్యామ్నాయంబీ

విద్యాసంవత్సరం ప్రారంభానికి

ముందే బదిలీలు

అంబేద్కర్ విదేశీ విద్య పునరుద్ధరణబీ

బాలికలకు 'కలలకు రెక్కలు' పథకం

ప్రతి త్రైమాసికానికి ఫీజు రీయింబర్స్‌మెంట్

విడుదల హామీ

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, గ్రంథాలయాల

బలోపేతంపై దృష్టి


2లో




రాష్ట్ర విద్యా వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుడుతూ, మెగా డీఎస్సీ నిర్వహణ సహా పలు అంశాలపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉన్నతాధికారులతో విస్తృత స్థాయి సమీక్ష జరిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో సుమారు మూడు గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలో పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విభాగాల పనితీరును మెరుగుపరిచే దిశగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**మెగా డీఎస్సీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు** జూన్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలు, టీసీఎస్ అయాన్ సెంటర్లలో కంప్యూటర్లు, ఇతర మౌలిక సదుపాయాలు





2లో


- కేంద్ర వ్యవసాయ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ

- కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం

# మెగా డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కాల్ సెంటర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. టెట్ అర్హతలే డీఎస్సీకి వర్తిస్తాయని, అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు సర్టిఫికెట్ల అప్‌లోడింగ్ కోసం ప్రత్యేక ఆప్షన్ ఇచ్చామని, వెరిఫికేషన్ నాటికి వాటిని సమర్పిస్తే సరిపోతుందని మంత్రి లోకేశ్ వివరించారు.

**టెన్త్ రిజల్ట్స్ పై సమీక్ష** ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాలను సమీక్షించిన మంత్రి, అకడమిక్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి వచ్చే విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, 'ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు' ప్రాతిపదికన వివాదాస్పద జీవో 117కు ప్రత్యామ్నాయాన్ని రూపొందించినట్లు తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను 'షైనింగ్ స్టార్స్' పేరుతో సన్మానించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

**పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు** టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్‌కు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను చేపట్టాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యాశాఖలోని అన్ని స్థాయిల సిబ్బంది బదిలీలు పూర్తి చేయాలని ఆదేశించారు. బడి ఈడు పిల్లలందరూ పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులను చైతన్యపరచాలని, పుస్తకాలు, విద్యామిత్ర కిట్లు సకాలంలో సిద్ధం చేయాలని సూచించారు.

**కలలకు రెక్కలు' పథకం ప్రారంభించడానికి మార్గదర్శకాలు**

ఉన్నత విద్యపై దృష్టి సారిస్తూ, గత ప్రభుత్వం నిలిపివేసిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని పునఃప్రారంభించేందుకు అవసరమైన విధివిధానాలను త్వరితగతిన రూపొందించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఉన్నత విద్య అభ్యసించే బాలికలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'కలలకు రెక్కలు' పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించడానికి మార్గదర్శకాలు సిద్ధం చేయాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు, అధ్యాపకుల కొరత, పనితీరు మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. డిగ్రీ కళాశాలల్లో అమలు చేయనున్న త్రీ-మేజర్, సింగిల్ మేజర్ సబ్జెక్టుల విధానంపై భాగస్వాముల అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను బలోపేతం చేయడంతో పాటు, క్యూఎస్ టాప్-100 ర్యాంకింగ్స్‌లో రాష్ట్రంలోని రెండు విశ్వవిద్యాలయాలు స్థానం సంపాదించేలా ప్రమాణాలను పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు

**గ్రంథాలయాల ఆధునీకరణ, లెక్చరర్ల బదిలీలకు గ్రీన్ సిగ్నల్**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 205 ప్రభుత్వ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు, ప్రజలకు మరింత ఉపయోగపడేలా ఆధునీకరించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల బదిలీలకు కూడా మంత్రి ఆమోదం తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, కాలేజీ విద్య డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## అన్నదాతకు అండగా..

ఎన్నికలకు ముందు ఆయా వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా లక్షలాది మంది రైతులకు ఆర్థిక సహకారం అందించే కీలక పథకం అమలుకు ఉపక్రమించింది. ఈనెలలోనే దాన్ని వర్తింపజేయనుంది. కేంద్ర ప్రభుత్వం 'పీఎం కిసాన్' పేరుతో ఏటా ఒక్కో రైతుకు రూ.6వేలు ఇస్తుండగా ఆ పథకంతో రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు ఆర్థిక సాయాన్ని కలిపింది. ఆ ప్రకారం అన్నదాత సుఖీభవ పేరుతో అందించే రూ.20వేలలో రూ.6వేలు కేంద్రం నుంచి రానుండగా మిగిలిన రూ.14వేలను రాష్ట్రప్రభుత్వం ఇవ్వనుంది. అలాగే కేంద్రం మూడు విడతలుగా ఆ మొత్తం ఇస్తుండగా రాష్ట్రప్రభుత్వం కూడా తాము ఇచ్చే రూ.14వేలను మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమచేయనుంది.

**4.78లక్షల రైతు కమతాలు** జిల్లాలో మొత్తం 4.78 లక్షల రైతు కమతాలు ఉన్నాయి. అందులో 2.62 లక్షల సన్నకారు, 1.29 లక్షల చిన్న రైతులు ఉన్నారు. మరో 87వేలు ఇతర కమతాలు ఉన్నాయి. జిల్లాలో సాధారణంగా సుమారు 6.80 లక్షల ఎకరాల విస్తీర?ంలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారు. ఇదిలాఉండగా పీఎం కిసాన్ పథకం కింద జిల్లాలో 2.44 లక్షల మందికి ఆర్థిక సహాయం అందుతోంది. వారందరికీ రాష్ట్రప్రభుత్వం అమలు చేయనున్న అన్నదాత సుఖీభవ పథకం వర్తించనుంది. పీఎం కిసాన్‌లో కౌలు రైతులకు నగదు ఇవ్వడం లేదు. అయితే రాష్ట్రప్రభుత్వం ఈ పథకాన్ని అర్హులైన కౌలు రైతులకు కూడా వర్తించేలా ఉత్తర్వులు ఇచ్చారు. వారిని వ్యవసాయ, రెవెన్యూ అధికారులు గుర్తించాల్సి ఉంటుంది.

**అంతా ఆన్‌లైన్‌లోనే..** అన్నదాత సుఖీభవ పథకం అమలులో గ్రామస్థాయిలోని వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు, రెవెన్యూలోని వీఆర్వోలు కీలకం కానున్నారు. లబ్ధిదారుల ఎంపికను ప్రాథమికంగా వారు చేస్తారు. ఆ జాబితాను వారు ఆన్‌లైన్‌లో యాప్‌లో నమోదు చేస్తే మండల స్థాయిలోని తహసీల్దార్, వ్యవసాయ శాఖ అధికారి పరిశీలించి ఓకే చేయాలి. వాటిని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (డీఏవో) పరిశీలించి వ్యవసాయశాఖ కమిషనర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే సదరు జాబితాలోని రైతు ఖాతాలకు నగదు జమ అవుతుంది.

**అధికారులకు ఆదేశాలు**

ప్రభుత్వ నూతన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో తొలివిడత అన్నదాత సుఖీభవ పథకం 2.50 లక్షల మందికిపైగా రైతులకు అందే అవకాశం ఉంది. ఈ పథకంలో ఎవరెవరు అనర్హులు అనేది కూడా ప్రభుత్వం మార్గదర్శకాల్లో వివరించింది. తదనుగుణంగా లబ్ధిదారులైన రైతుల జాబితాలను సిద్ధం చేసి వ్యవసాయ శాఖ కమిషనర్ పోర్టల్‌లో నిక్షిప్తం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించింది. కాగా అన్నదాత సుఖీభవ మార్గదర్శకాలు సోమవారం అందాయని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. తదనుగుణంగా అర్హులైన లబ్ధిదారుల జాబితాలను ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు రూపొందించి నివేదిస్తామని ఆయన చెప్పారు.

## జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో కనిపించని డిప్యూటీ సీఎం ఫోటో..




కేవలం ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోలు పెట్టి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టకపోవడం గమనార్హం. నంద్యాలలో జనసేనకు ఆదరణ కరువు అయ్యిందని అనడానికి ఇది నిదర్శనమా..! లేక రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యమా..!! అని పలువురు విమర్శిస్తున్నారు. నంద్యాలలో జనసేన పార్టీకి అనువైన నాయకులు, బలమైన అధినాయకత్వం లేకపోవడం, కేవలం పార్టీలో పిల్ల నాయకులు ఉండడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పార్టీ కూటమిలో భాగంగా ఉన్నా ఇలా తమ అధినాయకుడికి అగౌరవంగా ఫోటోను పెట్టకపోవడం పట్ల అభిమానులు అధికారుల తీరు పై తమ వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. కనీసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో పెట్టకపోవడం రాజకీయంగా పలు విమర్శలకు దారి తీస్తుంది..!

## వేటు మొదలైంది!

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింది. అందుకోసం వైద్యులు, సిబ్బంది ముఖ హాజరు (ఎఫ్ఆర్ఎస్)ను ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వేసేవిధంగా చర్యలు తీసుకుంది. అయితే ప్రభుత్వం సాధారణ ఫోన్లకు యాప్‌ను రూపొందించగా జిల్లాలోని 16 మంది మెడికల్ ఆఫీసర్లు ఆ యాప్‌ను ఐఫోన్ల ద్వారా ట్యాంపరింగ్ చేశారు. వారు పనిచేసే చోట ఎఫ్ఆర్ఎస్ వేయకపోయినా అక్కడే వేసినట్లు చూపించింది. ఈ విషయాన్ని వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు గుర్తించి చర్యలకు ఉపక్రమించారు. జిల్లాలో కాంట్రాక్టు కింద ఇరువురు మెడికల్ ఆఫీసర్లు పనిచేస్తున్నారు. ఐఫోన్ ద్వారా ఎఫ్ఆర్ఎస్‌ను ట్యాంపరింగ్ చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారిని తొలగించాలని డీఎంహెచ్‌వోను హెల్త్ డైరెక్టర్ ఆదేశించారు.

**200 మంది ఉద్యోగులు కూడా..** వైద్యశాఖలో సుమారు 200 మంది వరకు రెగ్యులర్ ఉద్యోగులు ఫోన్ ట్యాంపరింగ్ ద్వారా హాజరుతోపాటు విధులకు ఆలస్యంగా వెళ్తున్నట్లు గుర్తించారు. వారిలో కొందరు పనిచేసే వైద్యశాల వద్దకు వెళ్లి ముఖ హాజరు వేసి లోపల అడుగు పెట్టకుండానే తిరిగి సాయంత్రం ఎఫ్ఆర్ఎస్ వేస్తున్నట్లు కూడా పసిగట్టారు. వారందరికీ సీసీఎల్ఏ రూల్ ప్రకారం సంజాయిషీ నోటీసులు జారీ చేయాలని డైరెక్టర్ ఆదేశించారు. దీంతో ఉద్యోగుల్లో అలజడి రేగింది. ఇప్పటివరకు ఇష్టానుసారంగా వ్యవహరించిన వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రెగ్యులర్ వారిని కేవలం సంజాయిషీ నోటీసులతో వదిలేస్తారా? కఠిన చర్యలు తీసుకుంటారా? అన్న ఆందోళన వారిలో నెలకొంది.

## ప్రతీ రైతుకు యూనీ కోడ్ కార్డు

కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు జారీ చేసిన తరహాలోనే ప్రతి రైతుకు "రైతు విశిష్ట సంఖ్య" ఫార్మర్ యూనీ కోడ్‌ను ఇవ్వాలని నిర?యించింది. ఇందుకు ఈ నెల 5 నుంచి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్, తదితర వ్యవసాయాధారిత కేంద్ర పథకాల వర్తింపులో ఈ కార్డు కీలకపాత్ర వహించనున్నది. మే 5 నుంచి జూన్ 6 వరకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం అమలుకు వ్యవసాయ విస్తరణ అధికారులు నిరీ?త షెడ్యూల్ మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల పేర్లను నమోదు చేసుకుంటారు. ఏఈవోలు గ్రామానికి వచ్చినప్పుడు గాని, మీసేవ ద్వారాగాని వెబ్‌సైట్‌లో లాగిన్ అయి రైతు తన ఆధార్ నంబర్‌ను పట్టాదారు పాస్‌పుస్తకం లేదా 1బిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భూమి ఉన్న ప్రతి రైతు తన భూముల వివరాలను ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో పొందుపర్చుకుని తన యాజమాన్య వివరాలను ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేస్తే కేంద్ర ప్రభుత్వం దాని ఆధారంగా రైతు విశిష్ట సంఖ్య(ఫార్మర్ ఐడీ)ని ఇస్తుంది. 11 నెంబర్లతో కూడిన ఈ రైతు గుర్తింపు కార్డు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఉపయోగపడుతుంది.

**రైతు భరోసా, రుణమాఫీతో సంబంధం లేదు** రాష్ట్ర రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని దీనిని జారీ చేస్తారు. ఏ రకమైన యాజమాన్య హక్కును కొత్తగా కల్పించరు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రైతు భరోసా, రుణమాఫీ తదితర పథకాలకు ఈ రైతు రిజిస్ట్రీ కార్యక్రమానికి ఏరకమైన సంబంధం లేదు.

**ఇలా నమోదు చేసుకోవాలి** మీసేవ కేంద్రాలకు వెళ్లి వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత రైతు తన ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆధార్‌కు లింకు చేసిన మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేసిన తర్వాత రైతు మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. మరోసారి ఓటీపీ వచ్చిన తర్వాత మాత్రమే రైతు వివరాలు ఆన్‌లైన్‌లో డిస్‌ప్లే అవుతాయి. ఆ సర్వే నెంబర్లను సెలక్ట్‌చేసి సబ్మిట్ చేస్తే మరోసారి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఎంటర్ చేసిన తర్వాత రైతుకు 11 సంఖ్యల ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ జనరేట్ అవుతుంది. ఈ నంబర్ రైతు మొబైల్‌కు వస్తుంది. దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తవుతుంది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ కోరింది.

## లిక్కర్ స్కాంలో దిలీప్ త్రిపాత్రాభినయం

జగన్ జమానాలో చోటుచేసుకున్న రూ.వేల కోట్ల విలువైన అతిపెద్ద మద్యం కుంభకోణం కేసులో పైలా దిలీప్ ప్రధాన పాత్ర పోషించారని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) పేర్కొంది. ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డికి ముఖ్య అనుచరుడైన ఈయన ఈ వ్యవహారంలో త్రిపాత్రాభినయం చేసినట్లు తెలిపింది. డిస్టిలరీస్‌లో ఎవరెవరు కమీషన్లు ఇచ్చారో రాజ్ కసిరెడ్డికి వివరాలు పంపి.. ఆయన సూచన మేరకు తర్వాతి వారంలో ఆర్డర్లు ఇచ్చేలా డిపోలను సైతం ఎలా మేనేజ్ చేశారు.. ఆ మొత్తాన్ని ఎలా మనీలాండరింగ్ చేశారో సంచలన వివరాలను కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో వివరించింది. రాజ్ కసిరెడ్డి సూచన మేరకు ఎవరెవరికి మద్యం సరఫరా ఆర్డర్లు ఇవ్వాలో.. ఎంత ఇవ్వాలో.. ఎవరికి తిరస్కరించాలో దిలీప్ నిర?యించేవారని స్పష్టం చేసింది. '2019-24 మధ్య అమలైన మద్యం కుంభకోణంలో డిస్టిలరీస్ నుంచి కమీషన్లు వసూలు చేసిన బృందానికి దిలీప్ కెప్టెన్‌గా వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వంలో మద్యం ఉత్పత్తి, సరఫరా, అమ్మకాలపై పూర్తి నియంత్రణ పొందేందుకు ప్రభుత్వ అధికారులు, వైసీపీ నేతలు, లిక్కర్ వ్యాపారుల సమ్మతితో ఏర్పడిన లిక్కర్ మాఫియాలో కీలక వ్యక్తి. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్(ఏపీఎస్‌బీసీఎల్)పై పెత్తనం చెలాయించేలా ఒక ముఠాను ఏర్పాటు చేసి నాయకత్వం వహించారు. కమీషన్లు ఇచ్చిన వారికి సరఫరా ఆర్డర్లు, ఇవ్వని వారికి ఛీత్కారాల వెనుక ఉన్నది ఈయనే. శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన దిలీప్.. తాను ఏది చెబితే అది వినే రాజ్ కసిరెడ్డి(ఏ-1) నమ్మకాన్ని ఎప్పటికప్పుడు చూరగొంటూ బాగా దగ్గరయ్యారు. కమీషన్ల రూపంలో రూ.కోట్లు వసూలు చేయడమే గాక.. ముడుపులు తీసుకుని ఖరీదైన స్థిరాస్తులు, విదేశీ కార్లు కొనుగోలు చేశారు. మద్యం సరఫరాదారుల నుంచి లంచాలు డీల్ చేయడంలో ఈయన ముం దుండే వారని ఈ కేసులో మూడో నిందితుడైన ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేక అధికారి డీవీ సత్యప్రసాద్ వాంగ్మూలం ఇచ్చారు. బూనేటి చాణక్య(ఏ8), తాటిపర్తి కిరణ్ కుమార్ రెడ్డి(ఏ9)తో కలిసి దిలీప్ డిస్టిలరీల యజమానుల నుంచి కమీషన్లు వసూలు చేసేవారు. సదరు డిస్టిలరీల యజమానులు ఇచ్చిన వాంగ్మూలాల ప్రకారం.. దిలీప్ ఏర్పాటు చేసిన బృందం కమీషన్లను నగదు రూపంలో సేకరించి.. ఆ సొమ్మంతా మూడో కంటికి తెలియకుండా వివిధ మార్గాల్లో ఓ కేంద్రానికి తరలించారు. ఇప్పటి వరకూ తేలిన లిక్కర్ స్కాం విలువ రూ.మూడున్నర వేల కోట్లు. దిలీప్ విదేశాలకు పారిపోయే ప్రయత్నం చేయగా.. చెన్నై విమానాశ్రయంలో అరెస్టు చేశాం. ఈ కుట్రలో ఇతర నిందితులను కూడా అరెస్టు చేయాల్సి ఉంది' అని సిట్ రిపోర్టులో వివరించింది.

## గడివేముల మండలం బుజనూరు గ్రామంలో సుంకులమ్మ దేవర మహోత్సవం సందర్భంగా పోలీసువారి హెచ్చరికలు..



**నంది పత్రిక గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం లోని గడివేముల మండల పరిధిలో గల బూజునూరు గ్రామంలో సుంకులమ్మ జాతర సందర్భగా గ్రామంలో దేవర మహోత్సవం గురించి ఎలాంటి గొడవలకు తావు లేకుండా పోలీసు వారి హెచ్చరికలు పాటించి, ఆలయ కమిటీ వారు నిర్వహించిన కేవలం భక్తులు అమ్మవారిని దర్శించుకునే విధంగా తగిన జాగ్రత్తలు సూచనలు పాటించవలసిందిగా ఆలయ కమిటీ వారి సూచనల మేరకు తగిన సూచనల గురించి పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల ఎస్సై సిసి నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సుంకులమ్మ దేవరగురించి భక్తులకు గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు వారి పర్యవేక్షణ గ్రామంలో ఉంటుంది కనుక వచ్చే భక్తులకు ప్రజలకు హెచ్చరికలు తగిన సూచనలు కమిటీ సభ్యులకు గ్రామ ప్రజలకు తెలియజేశారు, సందర్భగా గడివేముల పోలీస్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు..

## ద్విచక్ర వాహనంలో పడి యువకుడు మృతి

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**అమరాపురం పల్లె వెలుగు : మే 05:** మండల పరిధిలోని పేలుబండ గ్రామానికి చెందిన హనుమంత రాయుడు(30) సంవత్సరాలు కరా?టక రాష్ట్రం మిడిగేసి గ్రామానికి పెండ్లి నిమిత్తం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో ద్విచక్ర వాహనంలో ప్రమాదవశాత్తు క్రింద పడి తలకు బలమైన గాయం కావడంతో తుమకూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు భార్య ప్రమీల తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త చనిపోయాడన్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ హనుమంత రాయప్ప కుటుంబానికి అండగా ఉంటుందని, వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఈరన్న, క్లస్టర్ ఇంచార్జి ప్రభు, చెరువు సంఘం అధ్యక్షుడు వీరమల్లప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ లు మంజునాద్, గిరీష్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో పర్యటించిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి

### మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి.



**ములుగు జిల్లా బ్యూరో : మే 5 పల్లె వెలుగు** ములుగు జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన్ చారిని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ %డ%మాజీ జడ్పి చైర్మన్ చైర్మన్ బడే నాగజ్యోతి మర్యాదపూర్వకంగా కలిసారు.ములుగు జిల్లాతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి మాజీ స్పీకర్ తో బడే నాగజ్యోతి చర్చించారు.ప్రజల పక్షాన నిరంతరం పోరాడే నాగజ్యోతిని మాజీ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ సిరికొండ మధుసూదన చారి అభినందించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి గండి కుమార్, గొర్రె సమ్మయ్య దూడబోయిన శ్రీనివాస్, దూడబోయిన మహేందర్, జిల్లాసోషల్ మీడియా నాజర్ ఖాన్, సురేష్ రెడ్డి, రాజు, పాడియా చంటి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం ఘటనలో ఏడుగురు అధికారులపై వేటు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఇటీవల గోడ కూలిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఈ దురెటనపై విచారణ జరిపిన త్రిసభ్య కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలిన ఏడుగురు అధికారులను సస్పెండ్ చేసింది. అదే సమయంలో, నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను బ్లాక్‌లిస్టులో పెట్టడంతో పాటు, అతనిపై, మరో ఇద్దరు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిపోవడంతో ఏడుగురు భక్తులు మరణించడం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఘటనకు గల కారణాలను, బాధ్యులను గుర్తించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. ఈ కమిటీ క్షుణ?ంగా విచారణ జరిపి, ప్రభుత్వానికి తమ నివేదికను అందజేసింది. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. కమిటీ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం, బాధ్యులపై తక్షణ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో దేవాదాయ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన ఏడుగురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) కె. సుబ్బారావు, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శ్రీనివాసరావు, ఏపీటీడీసీ ఈఈ రమణ, డిప్యూటీ ఈఈలు కె.ఎస్.ఎన్. మూర్తి, స్వామి, ఏపీటీడీసీ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పి.మదన్, ఆలయం జూనియర్ ఇంజనీర్ (జేఈ) కె.బాబ్జీ ఉన్నారు. వీరితో పాటు, నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ను కూడా పూర్తిగా బాధ్యుడిని చేస్తూ, అతడిని బ్లాక్‌లిస్టులో చేర్చాలని ప్రభుత్వం నిర?యించింది. అంతేకాకుండా, సదరు కాంట్రాక్టర్ తో పాటు, నిర్లక్ష్యానికి బాధ్యులైన ఇద్దరు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ చర్యల ద్వారా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.



## రాష్ట్ర ఆర్థిక స్థితిపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ సచివాలయం న్యూస్ టుడే : మే 5 (పల్లె వెలుగు )** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఆర్థికంగా బాగా లేదన్నారు. అప్పు పుట్టడం లేదన్నారు. అణా పైసా కూడా ఎవడు ఇస్తలేడన్నారు. ఎవరినైనా కలవడానికి వెడితే తెలంగాణా రాష్ట్ర ప్రతినిధులను బ్యాంకర్లు దొంగలను చూస్తున్నట్లు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీకి పోతే అపాయింట్మెంట్ కూడా ఇస్తలేరని, వీడొస్తే చెప్పులు కూడా ఎత్తుకుపోతడేమోనన్నట్లుగా.. ఆ పరిస్థితి ఉంది దేశం ముందర.. అప్పు పుడితే నేను కూడా ఏదో ఒకటి చేసి తెచ్చి ఇచ్చేవాడిని.. అప్పు పుట్టట్లేదు..ఈ రాష్ట్ర ప్రభుత్వ పరువును బజారున పడేయవద్దని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఓ కుటుంబం ఆర్థికంగా ఛిన్నాభిన్నమై దివాళా తీస్తే ఎలా ఉంటుందో, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. పదకొండు శాతానికి ఎవడైనా అప్పులు తీసుకువస్తడా? 10 రూపాయల మిత్తికి డెయిలీ ఫైనాన్స్ తెచ్చుకున్న తరహాలో, అంతకంటే అధ్వాన్నంగా ఎక్కువకు అప్పులు తెచ్చి, మీ చావు మీరు చావండనే తరహాలో హ్యాపీగా ఫాం హౌజ్ లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూడు నెలలకోసారి బయటకొచ్చి తిట్టి పోతాడని అన్నారు. రాష్ట్ర ఆర్థిక విధ్వంసానికి కేసీఆర్ కారకుడని ఆయన పేరు ప్రస్తావించకుండానే వ్యాఖ్యానించారు



# మది కోరిన ప్రణయం

**మంత్రాలయం మే05 పల్లె వెలుగు (ప్రతినిధి)** అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఒక పదిహేను ఏళ్ల అమ్మాయి విజయవాడ రోడ్డు మీద పరుగు పెడుతుంది. చేతిలో ఒక చిన్న కవర్ తప్ప ఏమీ లేదు. వెనక్కి వెనక్కి తిరిగి చూస్తు పరుగు పెడుతుంది ఆ అమ్మాయి. అదే రోడ్లో ఇంకో వైపు నుంచి సుమారు యాభై , యాభై ఐదు ఏళ్ల మధ్య వయసు ఉన్న అతను కార్ డ్రైవింగ్ చేసుకుంటు వస్తున్నారు. ఆకారుని చూసి భయపడి తన కోసమే ఎవరో వచ్చారు అనుకొని రోడ్డు పక్కకు వెళ్లిపోయి చీకటిలో ఒక చెట్టు వెనక నక్కి కూర్చుంటుంది. కారులో డ్రైవ్ చేస్తున్న అతను సడన్ గా గుండె పట్టుకొని స్టీరింగ్ ని అటు ఇటు తిప్పుతు సడన్ బ్రేక్ వేసి కారుఆపేస్తారు. చీకట్లో నుంచే ఆ కారువైపు చూస్తున్న ఆ అమ్మాయి లోపల అతను గుండె పట్టుకొని ఇబ్బంది పడడం చూసి నెమ్మదిగా రోడ్డుకి అటు ఇటు చూసి మనుషులు ఎవరు కనిపించకపోవడంతో ఆ కారు దగ్గరికి పరిగెత్తుకొని వస్తుంది. కారు దగ్గరికి వచ్చి డోర్ కొడుతు సార్ సార్ ఏమైంది మీకు అని అడుగుతుంది కంగారుగా ఆయనకి అప్పటికే మైకం కమ్మేయడంతో సీట్లో పక్కకి ఒరిగిపోతారు. అయ్యో ఏమైంది సార్" కి అలా పడిపోయారు ఇప్పుడు నేను ఏం చేయాలి అని ఆలోచిస్తు ఏం చేయాలో అర్థం కాక అటు ఇటు చూస్తున్న తనకి ఇంకో కారు రావడం కనిపిస్తుంది. అమ్మో నాకోసం ఎవరో వస్తున్నారు అనుకొని భయపడి రోడ్డు పక్కన ఉన్న చిన్న రాయి తీసుకొని కారు గ్లాస్ పగలగొట్టి డోర్ అన్లాక్ చేసి కార్ ఎక్కి వాళ్లకి కనిపించకుండా దాక్కొని కూర్చుండి పోతుంది. వెనక వచ్చిన కారు ముందుకు వెళ్ళిపోగానే "హమ్మయ్య" నాకోసం కాదు అని కార్ దిగబోతు అతన్ని చూస్తుంది. పక్కకి ఒరిగిపోయిన అతన్ని సార్ ఏమైంది సార్ మీకు అని వాటర్ బాటిల్ కనిపించడంతో అది తీసుకొని మొహం మీద నీళ్ళు కొడుతుంది. కానీ అతనిలో ఏమి చలనం లేకపోవడంతో అయ్యో ఏమైంది ఈయనకి అని చూస్తుండగా డాష్ బోర్డులో ఫోన్ కనిపిస్తుంది. ఫోన్ చేతిలోకి తీసుకొని ఇది లాక్ ఎలా ఓపెన్ చేయాలి నాకు తెలియదు కదా హా ఇప్పుడు ఫింగర్ ప్రింట్ ఎక్కువ వాడుతున్నారు కదా సార్ ఫింగర్ పనిచేస్తుందేమో చూస్తాను అని ఆన్ చేసి సెన్సార్ మీద ఆయన వేలు పెడుతుంది.బొటనవేలు పెట్టి చూస్తుంది ఓపెన్ అవ్వదు. అయ్యో సార్ ఈ సిస్టం పెట్టుకోలేదా అనుకుంటూనే మళ్లీ ఒకసారి ట్రై చేద్దాం అనుకొని అన్ని వేళ్ళు పెట్టి చూద్దామని చూపుడువేలు పెట్టేసరికి లాక్ ఓపెన్ అవుతుంది. వెంటనే రీసెంట్ కాంటాక్ట్స్ లోకి వెళ్లి ఆయన ఒక అరగంట క్రితం మాట్లాడిన నెంబర్ కి డయల్ చేస్తుంది. అవతల నుంచి హలో అని ఒక ఆడగొంతు వినిపించగానే. హలో హలో ఈఫోన్ ఓనర్ కారులో గుండె పట్టుకొని పక్కకు వాలి పోయారండి. నేను ఎంత పిలిచినా పలకడం లేదు. ఏం చేయాలో నాకు అర్థం కావడం లేదు మీరు ఎవరైనా వస్తారా ఫాస్ట్ గా అని అంటుంది భయంగా ఆ అమ్మాయి. ఏమంటున్నావ్ అమ్మ అని ఫోన్లో అవతల మాట్లాడుతున్న వ్యక్తి కంగారుగా అనడంతో నిజమండి విజయవాడ హైవేలో ఆయన అలా అయిపోయారండి నేను చూశాను కానీ నాకు ఏం చేయాలో తెలియడం లేదు. ఇక్కడ ఎవరు మనుషులు కూడా లేరు ప్లీజ్ తొందరగా వస్తారా మీరు? ఫోన్లో రీసెంట్ కాల్ లో మీనెంబరే ఉంది అందుకే మీకు చేశాను అని అంటుంది. కరెక్ట్ అడ్రస్ చెప్పమ్మా ఎక్కడో నేను ఇప్పుడే మా వాళ్లకు చెప్తాను. నేను వైజాగ్ లో ఉన్నాను ఆయన మావారే ఏమైంది ఆయనకి అని ఏడుస్తు అడుగుతారు ఆవిడ.శఅయ్యో మీరు బాధపడకండి ముందు ఎవరినన్నా పంపించండి అర్జెంటుగా ఆయనకు ఇంకా ఊపిరాడుతుంది అని ముక్కు దగ్గర వేలు పెట్టి చూసి అమాయకంగా చెప్తుంది. ఇప్పుడే చెప్తాను కరెక్ట్ గా మీరు ఎక్కడున్నారో చెప్పండమ్మా అని అనగానే విజయవాడ వైజాగ్ హైవే రూట్ లో గన్నవరం దగ్గరలో ఉన్నామండి. ఓకే అమ్మ ఇప్పుడే నేను పంపిస్తాను ఆయనని వదిలేసి ఎక్కడికి వెళ్ళకు అమ్మ అని ఫోన్ కట్ చేసి ఆవిడ ఎవరికో ఫోన్ చేసి చెపుతుంది. మళ్లీ వెంటనే ఆ ఫోన్ కి ఫోన్ చేస్తుంది ఆవిడ ఆ అమ్మాయి ఫోన్ ఎత్తి చెప్పండి ఎవరికైనా చెప్పారా అని అడుగుతుంది. అక్కడికి దగ్గర్లోనే మా వాళ్ళు ఉన్నారు వచ్చేస్తారు నువ్వు మాత్రం అప్పటివరకు వదిలేసి వెళ్ళకమ్మ నువ్వు ఎప్పుడు చూసావు అసలు అని అడుగుతారు ఆవిడ. ఇప్పుడే నండి నేను చూసేసరికి గుండె పట్టుకొని ఇబ్బంది పడుతున్నారు కార్ ఆపేసి నేను వచ్చి పిలిచాను కానీ ఆయన అప్పటికే బాగా నొప్పి వచ్చిందేమో పక్కకి ఒరిగి పోయారు నాకు ఏం చేయాలో అర్థం కాలేదు అందుకని రాయితో గ్లాస్ పగలకొట్టి లోపలికి వచ్చాను ఏమనుకోకండి అని అంటుంది అమాయకంగా నువ్వు దేవతల వచ్చావమ్మ నిన్ను ఎందుకనుకుంటాం అని ఆయనకు ఎలా ఉంది లేపడానికి ప్రయత్నం చేయమ్మ అని చెబుతుంది ఆవిడ నేను చాలా ప్రయత్నం చేశానండి మొహం మీద నీళ్లు కూడా కొట్టాను కానీ ఆయనకి స్పృహ రాలేదు ఇప్పుడు కూడా లేపుతూనే ఉన్నాను. గుండెమీద చెయ్యేసి చూశాను గుండె నెమ్మదిగా కొట్టుకుంటుంది ముక్కు దగ్గర వేలు పెట్టి చూసాను శ్వాస ఆడుతుంది మీరు భయపడకండి వాళ్ళు తొందరగా వస్తే హాస్పటల్ కి తీసుకెళ్తే ఆయనకి ఏమీ కాదు అని అంటుంది. అప్పుడే అక్కడికి ఒక కారులో ఇద్దరు మగవాళ్ళు రావడంతో ఫోన్ కట్ చేసి భయం భయంగా చూస్తు ఉంటుంది ఆ అమ్మాయి. కారు దగ్గరికి వచ్చి డోర్ తీయగానే నేనేం చేయలేదు సార్ ఆయన గుండె పట్టుకొనిపడిపోయారు. అందుకే గ్లాసు పగలగొట్టాల్సి వచ్చింది అని వణుకుతూ కార్ దిగి చెప్తున్న ఆ అమ్మాయిని చూసి నువ్వేం భయపడకు అమ్మ నిన్ను ఏమీ అనము అని అతనితో వచ్చిన ఇంకో అతను స్టెతస్కోప్ పట్టుకొని కారులో ఉన్న అతన్ని చెక్ చేసి ఒక ఇంజక్షన్ చేసి మైల్డ్ స్ట్రోక్ అనుకుంటా ఒకసారి హాస్పిటల్ కి తీసుకువెళ్లాం టెస్టులు చేసి చూస్తే తెలుస్తుంది అని అంటారు.

ఓకే అని అతన్ని తీసుకొని కారులో ఎక్కించుకొని థాంక్స్ అమ్మ చాలా హెల్ప్ చేశావు నువ్వు చూడకపోతే ఆయనకి ఏమి అయ్యేదో అనివెళ్లబోతూ అవును నువ్వు ఈ టైం లో ఇక్కడ ఏం చేస్తున్నావ్ అని అడుగుతారు వాళ్లు. అది అది అని చేతులు నలుపుకుంటున్న అమ్మాయిని చూసి ఆ అమ్మాయి వాలకాన్ని చూసి సరే నువ్వుభయపడొద్దు కానీ ఈటైంలో ఇలా ఒంటరిగా ఉండడం మంచిది కాదు పైగా ఆయన్ని కాపాడిన వాళ్ళు ఎవరో ఆయన తెలుసుకోకపోతే మనశ్శాంతిగా ఉండరు ఆయన.ఆయనకు మెలకువ వచ్చిందాక ఆయన దగ్గర ఉండి ఆయనకి కనిపించి వెళ్లవు గాని నువ్వు ఎక్కడికి వెళ్లాలో చెప్తే మేము అక్కడ డ్రాప్ చేస్తాం రా వెళ్దాం అని అంటారు అందులో ఒకరు. వాళ్లతో వెళ్లాలా వద్దా అన్న ఆలోచనలో పడిపోతుంది ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలో తనకి తెలియదు... చూస్తే మంచోళ్ళ లాగేకనిపిస్తున్నారు. నేను ఇక్కడే ఉంటే వాళ్ళు నన్ను వెతుకుతూ ఉండుంటారు ఆల్రెడీ వాళ్లకి దొరికే కన్నా వెళ్లడమే మంచిది కదా అనుకొని మీరు మంచి వాళ్లేనా నన్ను ఏమీ చేయరు కదా అని అడుగుతుంది భయం భయంగా తను ఉన్న పరిస్థితి చూస్తే ఏదో ప్రాబ్లం లోనే ఉందని అర్థం అయిన వాళు ృ నువ్వు ఆ భయం పెట్టుకో అవసరం లేదమ్మ. మావల్ల నీకు ఎటువంటి ఆపద కలగదు వెళ్దాం ఇక్కడ ఎక్కువసేపు ఉండడం మంచిది కాదు అని మెకానిక్ కి ఫోన్ చేసి ఆకారును వచ్చి తీసుకు వెళ్ళమని చెప్పి ఆ అమ్మాయిని కారులో ఎక్కించుకొని తీసుకువెళ్తారు అక్కడినుంచి వాళ్లు ఆ కారు వెళ్లిన ఐదు నిమిషాలకి అక్కడికి ఒక పదిమంది రౌడీలు వచ్చి ఎక్కడికి వెళ్ళిందిరా ఇది? ఎక్కడని వెతుకుతాం ఎక్కడ కనిపించలేదు అని అనుకుంటు చుట్టూ చూస్తు ఉంటారు. హాస్పిటల్లో అతన్ని అడ్మిట్ చేసి అన్ని టెస్టులు చేసి పెద్దగా ప్రమాదం ఏమీ లేదు మైనర్ ఎటాక్ అని అర్థం అవగానే ఊపిరి పీల్చుకుంటారు వాళ్ళిద్దరు. అప్పటివరకు బిక్కుబిక్కు మంటూ ఒక పక్కన కూర్చున్న ఆఅమ్మాయి వాళ్ళు రిలీఫ్ గా ఫీల్ అవ్వడం చూసి ప్రమాదం ఏమీ లేదా అండి ఆయనకి బాగానే ఉన్నారు కదా పాపం ఆవిడ ఎవరో చాలా భయపడుతున్నారు ఫోన్ చేసి చెప్పండి అని అంటుంది అప్పటి వరకు తన చేతిలో ఉన్న ఫోను వాళ్లకి ఇస్తూ నేను ఆల్రెడీ ఫోన్ చేసి చెప్పానమ్మ తను బయలుదేరి వస్తుంది కూడా తెల్లవారేసరికి ఇక్కడ ఉంటుంది నిన్ను ఇక్కడే ఉంచమని చెప్పింది తను వచ్చేదాకా ఏమైనా తిన్నావా అసలు నువ్వు అని అడుగుతు తన ఒంటి మీద ఉన్న గాయాలని చూసి వాటిని క్లీన్ చేద్దామని దగ్గరికి రాగానే వద్దు నన్ను ముట్టుకోవద్దు అని వెనక్కి వెనక్కి వెళ్ళిపోతుంది. అరే నేనేం చేయట్లేదు అమ్మ ఆగాయాలని అలా వదిలేయ కూడదు అసలు గాయాలు ఏంటి? నువ్వు ఎవరు.? ఎక్కడి నుంచి వచ్చావని అడుగుతుంటే. నేను వెళ్ళిపోతానండి నన్ను పంపించేయండి అని అంటుంది భయంగా తను ఉన్న పరిస్థితుల్లో చెప్పడానికి కూడా ఇష్టపడట్లేదు అని అర్థమై సరే సరే నిన్ను మేమేమీ అడగం కానీ ఇప్పుడు నువ్వు ఈ నైట్ టైం లో బయటికి వెళ్లడం మంచిది కాదు. ఆడపిల్లవి కదా ఇక్కడే ఉండు ఈ రూమ్ లోనే ఆయన్ని చూసుకుంటు మేము ముట్టుకుంటే నీకు భయం కదా సిస్టర్ ని పంపిస్తాను వాళ్లు క్లీన్ చేసి నీకు మెడిసిన్ రాస్తారు అని చెప్పి వాళ్ళు బయటికి వెళ్లిపోయి సిస్టర్ ని పంపిస్తారు. ఆవిడ నీటుగా ఆగాయాలు అన్నిటిని క్లీన్ చేసి మెడిసిన్ రాసి ఇంతలా కొట్టారు ఎవరమ్మ నిన్ను అని అడుగుతుంది బాధగా. ఏమీ చెప్పకుండా సైలెంట్ గా ఉన్న తనని చూసి సరే రెస్ట్ తీసుకో నువ్వు ఇదిగో ఈ జ్యూస్ తాగు అని గ్లాసు తన చేతికి ఇచ్చి బయటికి వస్తుంది ఆ సిస్టర్. బాగా ఆకలిగా ఉందేమో జ్యూస్ గ్లాస్ ఎత్తింది దించకుండా తాగేస్తుంది ఆఅమ్మాయి. బయటినుంచి అదంతా చూస్తున్నవాళ్ళు అసలు ఎవరయి ఉంటుంది అమ్మాయి. ఒంటి మీద గాయాలు ఏంటి ? ఏదో ప్రాబ్లం లోనే ఉన్నట్టుంది లేకపోతే ఇంత అర్ధరాత్రి రోడ్డు మీదికి ఎందుకు వస్తుంది అని అనుకుంటుండగా సిస్టర్ బయటకి రాగానే ఆ గాయాలు ఏంటి సిస్టర్ అని అడుగుతారు. బాగా కొట్టారు సార్ విపరీతంగా కొట్టినట్టు ఉన్నారు అడుగుతుంటే ఏమీ చెప్పట్లేదు కానీ బాగా భయపడుతుంది సార్.అని చెప్పి ఆ సిస్టర్ అక్కడినుంచి వెళ్ళిపోతుంది. ఉదయం ఎనిమిది అవుతుండగా హాస్పిటల్ ముందు కారు దిగి పరుగు లాంటి నడకతో లోపలికి వస్తారు నలభై ఐదు ఏళ్ల ఆవిడ. రావడం రావడమే ఆవిడ కోసం ఎదురుచూస్తున్న వాళ్ళు అతను ఉన్న రూముకి తీసుకురాగానే బెడ్ దగ్గరికి వెళ్లి నిద్రపోతున్న ఆయన్ని చూసి అప్పుడు రిలాక్స్ అవుతారు ఆవిడ. ప్రమాదం ఏమీ లేదు మైనర్ స్ట్రోక్ మాత్రమే కానీ వెంటనే చూడడం మెడిసిన్ అందడం వల్ల ప్రమాదం నుంచి బయటపడ్డాడు ఎవరూ చూడకపోతే ప్రాబ్లమే అయ్యేది అని అంటారు ఆ ఇద్దరిలో ఒకరు. ఆ అమ్మాయి ఎక్కడ అని అడగగానే అదిగో అక్కడ అని ఒక మూలన భయం భయంగా చూస్తు కూర్చున్న అమ్మాయిని చూడగానే అక్కడికి వస్తారు ఆవిడ.

**ఆవిడ దగ్గరికి రాగానే లేచి నిలబడుతుంది నెమ్మదిగా** ఐదుఅడుగుల ఆరు అంగుళాలు ఎత్తులో నలిగి పోయి అక్కడక్కడ చిరిగినట్లుగా ఉన్న డ్రెస్సు, ఒంటినిండా గాయాలు. ఆల్చిప్పల్లాంటి కళ్ళల్లో బెదురు చూపులు. రేగిన జుట్టు. అయినా కూడా ముద్దుగా అందంగా కనిపిస్తున్న ఆ అమ్మాయిని చూడగానే తల మీద చేయి వేయబోతుంటే బెదురుగా వెనక్కి వెళ్లిన ఆ అమ్మాయిని చూసి బాధగా అనిపించి నిన్నేమీ అనట్లేదు అమ్మ అని దగ్గరికి తీసుకుని తల నిమురుతు. తన చేతిలో ఉన్న కవరు తీసుకొని చూస్తారు. టెన్త్ క్లాసు మార్కులిస్ట్ , సర్టిఫికెట్స్ ఉంటాయి అందులో. అందులో డేట్ అఫ్ బర్త్ చూడగానే నీవయసు పదిహేను ఏళ్ళ అని అడుగుతారు ఆవిడ. అవునండి ఇంకో రెండునెలల్లో పదిహేను వెళ్లి పదహారు వస్తుంది అని అంటుంది తనదైన అమాయకమైన మాటలతో మరి అప్పుడే టెన్త్ ఎలా అయిపోయింది నీకు. నేను బాగా చదువుతున్నానని మా స్కూల్ టీచర్ నన్ను ఎంకరేజ్ చేయడానికి ఎయిత్ క్లాస్ స్కిప్ చేయించారు. నీ పేరు అని ఆవిడ అంటుండగానే భూమిక అండి అని అంటుంది. మీవాళ్ళు ఎవరు ఆ టైంలో నువ్వెందుకు అలా వచ్చావ్ ఈ ఒంటి మీద ఉన్న గాయాలు ఏంటి అని అడుగుతారు. నన్నేమీ అడగొద్దండి నేనేమీ చెప్పలేను ఇంక నేను వెళ్ళొచ్చా అండి అని అంటుంది బెదురుతు. ఓకే నేనేమీ అడగను కానీ ఇప్పుడు నువ్వు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నావ్. ఎవరైనా తెలిసిన వాళ్ళ దగ్గరికి వెళ్ళాలి అనుకుంటున్నావా అని అడుగుతారు ఆవిడ.

ఆ మాటకి ఏం చెప్పాలో తెలియక తలవంచుకొని నాకు ఎవరు తెలియదండి. కానీ నేను వెళ్ళాలి అని అంటుంది..

ఎవరో తెలియకుండా ఎక్కడికని వెళ్తావ్ అమ్మ అని అడుగుతారు ఆవిడ.ఏదైనా ఆశ్రమానికి వెళ్తానండి అక్కడ జాయిన్ అయితే నన్ను చదివిస్తారంట కదా నేను చదువుకోవాలి బాగా అని అంటుంది. నువ్విలా వెళ్లిన ఎవరు ఆశ్రమంలో జాయిన్ చేసుకోరమ్మ ఒక పని చేస్తావా.నాతో వచ్చేస్తావా నిన్ను నేను చదివిస్తాను అని అంటారు ఆవిడ. ఊహూ మీరు ఎవరో నాకు తెలియదు గా. మీతో నేను ఎలా వస్తాను. మీకు ఎవరైనా ఆశ్రమం వాళ్ళు తెలిసి ఉంటే నన్ను జాయిన్ చేయండి చాలు అని అంటుంది భూమి..

వైజాగ్ లో మాకు తెలిసిన ఒక ఆశ్రమం ఉంది అందులో జాయిన్ చేస్తాం మరి మాతో వస్తావా మేము మంచి వాళ్ళమే నిన్ను ఏమీ చేయం అని అంటుంది రాత్రి ఆ అమ్మాయి వాళ్ళని అడిగిన మాట వాళ్ళిద్దరు చెప్పడంతో రెండు నిమిషాలు ఆలోచించి ఇక్కడ ఉంటే ఎప్పుడైనా వాళ్లకు దొరుకుతాను ఊరు మారడమే మంచిది అనుకొని మరి నన్ను వాళ్ళు చదివిస్తారా అని అడుగుతుంది. వాళ్ళు చదివించకపోయినా నిన్ను మేము చదివిస్తాం ఓకేనా మాతో వద్దువు గాని ముందు నీకు డ్రెస్ తెప్పిస్తాను స్నానం చేయు. ఆయనకి మెలుకువ రాగానే మనం బయలుదేరుదాం వైజాగ్ అని అంటారు ఆవిడ.మిమ్మల్ని ఒకటి అడగొచ్చా అంటుంది భూమి. అడుగు తల్లి చాలా ఆకలిగా ఉంది ..నాకు ఏమైనా తెప్పిస్తారా ఊరికే వద్దు నా దగ్గర డబ్బులు కొంచెం ఉన్నాయి ..అని అంటుంది భూమి.అక్కడున్న ముగ్గరికి కళ్ళల్లో నుంచి నీళ్లు వచ్చేస్తాయి భూమి అలా అడగగానే. ఓకే ముందు నీకు టిఫిన్ తెప్పిస్తాను ఈలోపు మొహం కడుక్కో పో అని అనడంతో నా సర్టిఫికెట్స్ అని అడుగుతుంది.నేను జాగ్రత్తగా దాస్తాను నీ సర్టిఫికెట్స్ అని ఆవిడ అనడంతో వాష్ రూమ్ లోకి వెళుతుంది మొహం కడుక్కోవడానికి. ఏదో చాలా పెద్ద ప్రాబ్లం నుంచి బయట పడినట్టుంది ఈ అమ్మాయి తప్పించుకొని. ఇప్పుడే ఈ అమ్మాయి గురించి మనం ఎంక్వయిరీ చేస్తే ప్రమాదంలో పడుతుంది ఏమో అసలు తను ఎవరో, ఏంటో తన దగ్గర నుంచి తెలుసుకుని ఏం చేయాలో ఆలోచిద్దాం నా వరకు నా భర్తని కాపాడిన దేవత తను...తన బాధ్యతను నేను తీసుకుంటాను అని అంటుంది ఆవిడ అలాగే వైజయంతి నీ ఇష్టం మాకు కూడా అమ్మాయిని చూసి రాత్రి నుంచి జాలిగానే అనిపించింది.నువ్వు ఒక మాట అనుకున్నావంటే ఇంక వెనక్కి తీసుకోవు కదా మీ ఇష్టం అని అంటుండగా బెడ్ మీద ఉన్న ఆయనకి స్పృహ వస్తుంది. ఎలా ఉందండి ఇప్పుడు మీకు అని అంటారు వైజయంతి ఆయన పక్కన కూర్చొన నాకు బాగానే ఉంది అని అంటుండగా వాష్ రూమ్ లో నుంచి బయటికి వస్తున్న అమ్మాయిని చూసి రాత్రి ఆయన చివరిసారిగా అమ్మాయిని చూడడం గుర్తు తెచ్చుకొని ఈ అమ్మాయి అని అంటారు ఆయన. ఒక విధంగా నువ్వు ఇలా లేచి మాట్లాడుతున్నావు అంటే ఆ అమ్మాయే కారణం అని జరిగిందంతా ఇద్దరు చెప్పగానే ఇలా రామ్మ అని పిలుస్తారు. బెరుకు బెరుకుగా వచ్చి నిలబడుతుంది బెడ్ పక్కన. చాలా థాంక్స్ అమ్మ అని ఆయన అనగానే.. పర్వాలేదండి ఏదో నాకు చేతనైన సాయం చేశాను అంతే అని అంటుంది. ఓకే మనోహర్ ఇక మీదట నువ్వు ఇంతకుముందులా ఉండడానికి అవ్వదు. మైల్డ్ స్ట్రోక్ వచ్చేసింది నీకు.ఇంక కేరూఫ్గా ఉండాల్సిందే.మెడిసిన్ వాడాల్సిందే అని అంటారు ఆయన్ని అప్పటివరకు టెస్ట్ చేసిన డాక్టర్ ప్రశాంత్. ఇక మేము వెళ్ళొచ్చా అని అడుగుతారు చిరునవ్వుతో మనోహర్. హా ఫ్లైట్ టికెట్స్ బుక్ చేస్తాం ఫ్లైట్లో వెళ్లిపోండి ఎక్కువ జర్నీ వద్దు ఈరోజు. మీ కారు డ్యామేజ్ అయ్యింది కదా అది రిపేర్ చేయించి ఎవరికన్నా ఇచ్చి పంపిస్తాను. వైజయంతి వచ్చిన కారు డ్రైవర్ వేసుకొని వచ్చేస్తాడు.నువ్వు ఒక రెండు రోజులు రెస్ట్ తీసుకో వెళ్ళగానే పని అంటూ బయటికి వెళ్లకుండా అని అంటారు ఇంకొక అతను హర్ష...ఓకే నాయన ముందు మాకెళ్లడానికి ఏర్పాట్లు చూడండి ఈ హాస్పిటల్ లో ఉండడం నా వల్ల కాదు.. అప్పుడే అక్కడికి ఒక అమ్మాయి టిఫిన్ ,ఒక డ్రస్సు పట్టుకొచ్చి ఇవ్వడంతో ముందు తినేసి తర్వాత డ్రెస్ మార్చుకోమ్మ అని అనగానే ఆ టిఫిన్ తీసుకొని ఒక పక్కకి వెళ్లి కూర్చొని ఆత్రంగా తింటున్న ఆ అమ్మాయిని చూడగానే ఎన్ని రోజుల నుంచి తిండి లేకుండా ఉందో అని అంటారు వైజయంతి . మీరు కూడా టిఫిన్ చేయండి ముందు అని వాళ్లకు కూడా టిఫిన్ పెట్టడంతో అందరు తినేశాక భూమి డ్రెస్ మార్చుకొని రాగానే అందరు అక్కడ నుంచి బయలు దేరుతారు. గన్నవరం ఎయిర్పోర్ట్ లో అడుగు పెట్టగానే అమ్మో ఫ్లైట్లో నేను రాను నాకు భయం అంటుంది భూమి.నేనున్నాను కదా నీకేం భయం లేదు రా అని టైమ్ అవడంతో భూమిని తీసుకొని ఫ్లైట్ ఎక్కుతారు మనోహర్, వైజయంతి..ఇంకా ఉంది.ఇది కొంచెం కొంచెం ఎప్పుడు నుంచో రాస్తున్న భూమిక ప్రయాణం మొదలయింది మరి ఈ ప్రయాణం తనని ఏ గమ్యం చేరుస్తుందో చూడాలి అంటే ఫాలో అయిపోండి..

## ప్రమాదవశాస్తూ ట్రైన్ కింద పడి ఖాదర్ప్యూర్ వాసి మృతి...

### కొండ్రెడ్డి నారాయణరెడ్డికి ఘన నివాళి అర్పించిన విజయవాడ టిడిపి కార్యకర్తలు..





**మర్రిపాడు మే 05 పల్లె వెలుగు:** మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్ప్వూర్ గ్రామ నివాసి కొండ్రెడ్డి నారాయణరెడ్డి ఏప్రిల్ 24వ తేదీన విజయవాడ - తుని మధ్యలో ట్రైన్ దిగబోవు సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి ట్రైన్ కిందపడి చనిపోవడం జరిగింది. ఆయన యొక్క అకాల మరణం గ్రామ ప్రజలందరినీ కలవర పడేవిధంగా చింతింప జేసింది. గత 35 సంవత్సరాల క్రితం గ్రామంను వీడి బ్రతుకుదెరువు కోసం విజయవాడకు వెళ్లి అక్కడ హొటల్ మేనేజ్మెంట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ అదే సమయంలో తెలుగుదేశం పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతూ వస్తున్న నేపథ్యంలో ఆయన యొక్క మరణ వార్త విజయవాడలోని హనుమాన్ పేట టిడిపి కార్యకర్తలలో ఒకడైన కొండ్రెడ్డి నారాయణ అకాలమరణం టీడీపీ నాయకులు, కార్యకర్తలు జీవించుకోలేకపోయారు. ఆయన జ్ఞాపకార్థం ఆదివారం నాడు హనుమాన్ పేట ఫ్రెండ్స్ సర్కిల్ అధ్యక్షుడు ముప్పా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అటు తన జన్మించిన గ్రామం లోని గ్రామస్తులు ఇటు జీవనోపాధి కొరకు 35 సంవత్సరాల క్రితం వలస వచ్చి స్థిరపడ్డ భూమి మీద ప్రాణస్నేహితులను జతకట్టుకొని ఎక్కడ మచ్చలేని మనిషి వలె భౌతికంగా తమ ముందు లేకపోయినా మధుర స్మృతులతో తమ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయనకి ఘన నివారణ అర్పించారు.

## దేశంలో కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఒక్క టీడీపీ మాత్రమే మంత్రి సవిత

### కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

### కార్యకర్తల సంక్షేమం, భద్రతేటీడీపీ ధ్యేయం.


### వైసిపి చీప్ పాలిటిక్స్ ను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం మంత్రి సవిత





**అనంతపురం(రొద్దం) : చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు** దేశంలో కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఒక్క తెలుగుదేశం పార్టీనేనని మంత్రి సవిత తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం %వీ% కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు %లా% ఈరన్న, సంజీవప్ప ఇద్దరు గత రెండు నెలల క్రితం బైక్ ప్రమాదంలో చనిపోయారు .వారు ఇద్దరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ప్రమాదభీమా రాగా నేడు వారింటికి వెళ్లి ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందచేసిన మంత్రి సవిత.ఈ సందర్భంగా మంత్రి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ ,మేము మీకు అండగా ఉంటామని పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం, భద్రతే తెలుగుదేశం పార్టీ ధ్యేయంమని తెలిపారు.టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గార్ల చొరవతో రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరు అయ్యాయని తెలిపారు.


**వైసిపి చీప్ పాలిటిక్స్ ను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం.** వైసిపి పార్టీ ఉనికి కోసమే చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి తెలిపారు. వైసిపి పార్టీకి 11 సీట్లు వచ్చిన ఇంకా బుద్ధి రాలేదన్నారు.అమరావతి సభ విజయవంతమైనందుకు ప్రజలు సంతోషించారు .గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవ చేశారు. ప్రధాన మంత్రే స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనితనానికి కితాబిచ్చారు.ప్రపంచంలో అమరావతి నెంబర్ వన్ సిటీగా అవతరించనుంది.అమరావతి పునః ప్రారంభ సభ చాలా గొప్పగా విజయవంతం అయ్యిందని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారన్నారు. అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉందని మంత్రి తెలిపారు. అమరావతిని గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలు గా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయపెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను చూసి సూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అని అన్నారు.వైసీపీ పార్టీ ఉనికిని కాపాడటం కోసమే వైసీపీ నాయకులు చౌకుబారు రాజకీయాలు చేస్తున్నారని వారిపై మండిపడ్డ మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..





## నగరంలో ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు





**కర్నూలు పల్లె వెలుగు.....** నగర వ్యాప్తంగా ప్రధాన మురుగు కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభించినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రూ.1.06 కోట్లతో 150కి పైగా ప్రత్యేక సిబ్బందితో 52 వార్డుల్లో పూడికతీత పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే పాతబస్తీలో పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, త్వరితగతిన పూడికతీత పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ధర్నా




**నంద్యాల (ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు..):** నంద్యాల జిల్లా జనరల్ ఆస్పత్రిలో సమస్యలు విలవితాండవం చేస్తున్నాయని, ముఖ్యంగా సిటీ స్కాన్ గత పది రోజులుగా పనిచేయకపోయినా పట్టించుకునే నాధుడే కరువయ్యారని, దీనివల్ల ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆస్పత్రి గోడకు అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా. నరసింహులు, కె. మహమ్మద్ గౌస్, పి. వెంకట లింగం, పట్టణ కమిటీ సభ్యులు మౌలాలి, జైలాన్,లతో పాటు 50మంది కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ పేరుకే నంద్యాల జిల్లా ఆసుపత్రి అన్ని సమస్యలే ఉన్నాయని, నంద్యాల జిల్లా ఐదు సంవత్సరాలు దాటిన నంద్యాల జిల్లా ఆస్పత్రి సమస్యలు మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని,ముఖ్యంగా సిటీ స్కాన్ పరికరాలను వెంటనే తెప్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిఇక్కడకి వచ్చేది పేద ప్రజలేఅని ఇక్కడ కాకుండా బయటికి వెళ్లాలంటే 10వేలు పెట్టాల్సి వస్తుందని ఖర్చు పెట్టుకునే పరిస్థితి లేదని అన్నారు. ఎమ్,ఆర్,ఐ,సిటీ స్కాన్లలో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న రోగులకు కాకుండా,బయట నుంచి వచ్చే రోగులతో వేల రూపాయలు తీసుకొని ఎవరికి తెలియకుండా అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయని వెంటనే అడ్డుకట్ట వేయాలని, రోజుకు 1000 కి పైగా పెరుగుతున్న రోగులను దృష్టిలో పెట్టుకుని ఓపి సెంటర్లను పెంచాలని,నంద్యాలలో వెంటిలేటర్ తో కూడిన 108 అంబులెన్స్ సర్వీస్ ని ఉండేలాగా చూడాలని,ప్రజల అవసరాలను తీర్చుకునేందుకు వాడుకోవడానికి నీటి వసతిని కల్పించాలని, రేడియాలజీ కి సంబంధించిన ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ,జనరిక్ మందుల షాపును ఆసుపత్రి ఆవరణలోనే ఏర్పాటు చేయాలని, అల్ట్రా సౌండ్ డాక్టర్ ని వెంటనే నియమించాలని,ఖాళీగా ఉన్న 36 మంది అటెండర్ పోస్టులను, ఆస్పత్రిలో 31 పరిమితమై ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టుల ను భర్తీ చేయాలని.ఆసుపత్రికి తగిన రీతిలో పారిశుధ్య సిబ్బందిని నియమించాలి.స్ట్రెచర్, వీల్ చైర్ల కొరత లేకుండా చూడాలి.ప్రతి రూమ్ లో రోగులకు ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని, ఇన్ని రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే నంద్యాల శాసనసభ్యులు, మరియు మైనార్టీ శాఖ%డ% న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్. ఎమ్. డి. ఫరూక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పై 10 నెలల కాలంలో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని,పట్టించుకోలేదని, ఇప్పటికైనా దృష్టి సారించి ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసం కృషి చేయాలని జిల్లా జనరల్ ఆస్పత్రి పర్యటన చేసి సమస్యలను పరిష్కారం చేయడం కోసం కృషి చేయాలని,ఆస్పత్రి అభివృద్ధికై పాటుపడాలని అన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చెయ్యకపోతే సిపిఎం పార్టీగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టండి.







## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరోమే 5 పల్లె వెలుగు..** భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా గంగ జాతర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న తాతయ్య గుంట గంగమ్మ జాతర కు జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం ఉదయం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఆలయంలో అమ్మవారి దర్శనానికి భక్తుల కొరకు చేసిన ఏర్పాట్లు, ఇందిరామైదానం, క్యూ లైన్లు, పొంగళ్ళు కొరకు చేయాల్సిన ఏర్పాట్ల గురించి అధికారులు వివరించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని అన్నారు. దర్శనానికి అనుమతించే ధర్మ దర్శనం, ప్రత్యేక దర్శనం, విఐపి లు వెళ్ళే క్యూ లైన్లను పక్కగా చేయాలని అన్నారు. దర్శనానంతరం భక్తులు వెలుపలికి వెళ్ళే ర్యాంప్, క్యూ లైన్లను ఆర్ అండ్ బి అధికారులు తనిఖీ చేయాలని అన్నారు. భక్తులు ఆలయ ప్రదక్షిణ చేసే మార్గం ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ భక్తుల మధ్య తోపులాట జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయంలోనూ, పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి, శుభ్రంగా ఉంచాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. తుడా కార్యాలయంలో వి ఐ పి ల వాహనాలు పార్కింగ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మిగిలిన వాహనాలు లోనికి రాకుండా ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఇందిరా మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలకు అనువుగా ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. ఆలయం కు వెళ్ళే మార్గంలో ఉన్న దుకాణదారులు రోడ్లపైకి రాకుండా మార్కింగ్ చేయాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. పొంగళ్ళు పెట్టే మార్కెట్ లో తగు ఏర్పాటు చేసి, నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు సాయంత్రం లోపు పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి. మునికృష?, ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పీ రవి మనోహరాచారి, సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, కృషా?రెడ్డి, డి ఎస్పీ లు రామకృషా?చారి, భక్తవత్సలం, తుడా ఈ.ఈ.రవీంద్ర, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆలయ ఈ ఓ జయకుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఉత్సవ కమిటీ సభ్యులు మహేష్ యాదవ్, టిటిడి, తుడా , నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలి..







## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి రెండు రోజుల దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం

**కడప, చీఫ్ బ్యూరో మే 5 : పల్లె వెలుగు..** వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులకు సూచించారు.

సోమవారం ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఆవరణలో.. ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి వారి ఆధ్వర్యంలో.. రెండు రోజుల దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన %డ% విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తో పాటు ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం గుంటూరు లామ్ పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ, విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ, తిరుపతి ఆర్.ఏ.ఆర్.ఎస్. (సౌత్ జోన్) పరిశోధన సహాయ సంచాలకులు డా. వి.సుమతి లు హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల తలసరి ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు, వారి జీవన ఆర్థిక స్థితిని మెరుగు పరచడం కోసం ప్రతి వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారి, రైతు సశ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గత 20 ఏళ్లుగా శాస్త్రీయబద్ధంగా సిద్ధాంత పరంగా.సూచించిన సూచనలే రైతులుఅనుసరించేవారన్నారు. కానీ ప్రస్తుతం రైతులే క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్నారంటే... గర్వించదగ్గ విషయం అన్నారు. కావున వ్యవసాయ శాస్త్రవేత్తలుగా రైతులకు కావాల్సిన నిజమైన శాస్త్రీయ పద్ధతులను అందజేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురయ్యే నిజమైన సమస్యను గుర్తించినపుడే రైతులకు సంపూర్తి స్థాయిలో సహకారం అందించిన వారు అవుతారన్నారు. పరిశోధన ప్రాణాళికలో పారదర్శకత, నిజాయితీ లేకపోతే.. కొన్ని రకాల సంప్రదాయ, వారసత్వ పంటలుగా పేరొందిన పంట రకాలను మన ప్రాంత రైతులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పులకు, మన ప్రాంత భూమి స్వరూపానికి అనుగుణంగా పంటల పరిశోధన జరగాలన్నారు.. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్ కల్చర్ వ్యవసాయ రంగాన్నే పూర్తి స్థాయిలో మార్చి వేసిందన్నారు. సాగునీటి వ్యవస్థలో కూడా విస్తృతమైన, ఉపయోగకరమైన, అనుకులపైన పద్ధతులను అనుసరించేలా... కొత్త పద్ధతులను వెతకాలన్నారు. పరిశోధన అనేది కేవలం తాత్కాలిక లాభాల కోసం జరగకూడదని.. సాగుబడికి, దిగిబడికి, మార్కెటింగ్ కు అనువైన లాభదాయకమైన, మెకనైజేషన్ తోకూడిన నాణ్యమైన పద్ధతులను సూపొందించాలన్నారు. శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనలను.. రైతులకు ప్రజలకు సీజన్ల వారీగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. శాస్త్రీయ పద్ధతులను ప్రజలకు చేరవేయడంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల కమ్యూనికేషన్ సాధనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు గ్రామాల వారీగా.. వ్యవసాయ పరిశోధకులు.. రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పరిశోధన సంచాలకులు డా. పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ... రానున్న సంవత్సరంలో వ్యవసాయ పంటల సాగు ప్రాణాళికను సమర్థవంతంగా రూపొందించి.. రైతులకు లాభదాయకమైన పంటలను ఎంపిక చేయాలని శాస్త్రవేత్తలు, రైతు శాస్త్ర వేత్తలను కోరాను. విస్తరణ సంచాలకులు డా. జి. శివనారాయణ మాట్లాడుతూ.. సాగుకు ఆమోదయోగ్యమైన భూములు దక్షిణ మండల వ్యవసాయ ప్రాంత పరిధిలో 30% మాత్రమే ఉన్నాయని.. ఆ శాతాన్ని మూడింతలు పెంపొందించేందుకు రైతులను ప్రోత్సహిస్తూ లాభదాయకమైన పంటల వంగడాలను సాగులోకి తీసుకు వచ్చేనెదుకు వ్యవసాయ అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులు కృషి చేయాలన్నారు. రాస్ పరిశోధన సహాయ సంచాలకులు డా. వి. సుమతి మాట్లాడుతూ... దక్షిణ మండలము, జిల్లాల విభజన తరువాత తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వై.యస్.ఆర్ కడప, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు మొదలైన ఐదు జిల్లాలుగా ఏర్పాటు కావడం జరిగిందన్నారు. దక్షిణ మండలంలో ఖరీఫ్ కాలంలో 3,14,715 హెక్టార్ల సాధారణ విస్తీర?ంకు గాను 2,28,688 హెక్టార్లలో (73 శాతం) వివిధ వ్యవసాయ పంటలు సాగుబడి చేయగా.. రబీలో 4,99,984 హెక్టార్లకు గాను 3,82,470 హెక్టార్లలో (76 శాతం) వివిధ పంటలు సాగు చేయడమైనదన్నారు. అంతేకాక దక్షిణ మండల ప్రాంతీయ పరిశోధనా కేంద్రం పరిధిలో గత ఏడాదిలో వ్యవసాయ సాగుబడిలో సాధించిన పరిశోధన, విస్తరణ ప్రగతిపై... పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్షుణ?ంగా వివరించారు. అనంతరం దక్షిణ మండల వ్యవసాయ పరిశోధనా కేంద్రం పరిధిలో శాస్త్రవేత్తలు ప్రచురించిన పలు రకాల ప్రచురణ పుస్తకాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాస్త్రవేత్తలు, సంచాలకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, పశు సంవర్ధక శాఖ జెడి డా. శారదమ్మ, మైనర్ ఇరిగేషన్ అధికారులు, దక్షిణ మండల జిల్లాల వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు మంత్రి సవిత .



**అనంతపురం చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు..** రొద్దం మండలం యం. కొత్తపల్లి గ్రామంలో వున్న సచివాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన మంత్రి సవిత అనంతరం సచివాలయ ఉద్యోగుల పనితీరు పట్ల ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ సంక్షేమ పధకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజలకు అందేలా పనిచేయాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించి విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు



## స్కూటీ పై వెళ్తున్న మహిళపై చెట్టు పడి మహిళా మృతి



**విశాఖపట్నం చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు..** విశాఖపట్నం ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం విషాదం. చోటు చేసుకుంది స్కూటీపై వెళ్తున్న మహిళపై చెట్టు పడి మృతి చెందారు . సీతమ్మధారలోని ఏఎంజీ ఆసుపత్రి ఎదురుగుగా ఉన్న ప్రధాన రహదారిలో స్కూటిపై వెళ్తున్న మహిళపై చెట్టు కూలి ఆమె అక్కడిక్కడే మృతి చెందారు.ఘటనాస్థలానికి ఎంవీపీ పోలీసులు చేరుకుని విచారణ మొదలుపెట్టారు. ఈ ఘటనలో కారు, ట్రాక్టర్ పాక్షికంగా దెబ్బతిన్నాయి. మృతి చెందిన మహిళ పూరి? 40 సంవత్సరాలు గా స్థానికులు పోలీసులు గుర్తించారు..ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసిందని పోలీసులు పేర్కొన్నారు సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే విషు?కుమార్ రాజు పరిస్థితిని సమీక్షించారు.. రెస్క్యూ టీం తో హుటాహుటిన చెట్టును కట్ చేస్తున్న సిబ్బంది అధికారులు. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగకుండా వెంటనే పునర్దరించారు.



## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



**కడప, చీఫ్ బ్యూరో మే,5 పల్లె వెలుగు..** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ?ంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిరీ?త గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని. కడప పట్టణం పాలెం పల్లె కు చెందిన సి. వెంకట సుబ్బమ్మ వితంతు పింఛను పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. దువ్వూరు మండలం, కానగూడూరు కు చెందిన పి. ఖాసీంబూ తాను కొత్తగా నిర్మించుకున్న ఇంటికి నీటి కనెక్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు.తొండూరు మండల కేంద్రానికి చెందిన వి. శివ నారాయణ రెడ్డి సర్వే నెం. 347/ఏ లో ఓ.18 సెంట్ల స్థలం ను పట్టాదారు పుస్తకం లో ఎక్కించవలసిందిగా అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పిడి కిరణ్, ఎస్ డీసీ శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# అర్జీల సత్వర పరిష్కారమే ధ్యేయం



## దివ్యాంగుల వద్దకే వెళ్లి వారి నుండి అర్జీలు స్వీకరించిన కలెక్టర్ వెట్రి సెల్వి 226 అర్జీలు రాక

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు:**అర్జీదారుల సమస్య లను పరిష్కరించడమే కాకుండా వారిని గౌరవంగా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి స్పష్టం చేశారు. ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 226 దరఖాస్తులు స్వీకరించారు. వివిధ ప్రతిభావంతులు, దివ్యాంగులు వద్దకు వేదిక పైనుంచి కిందికి వచ్చి కలెక్టర్ వెట్రిసెల్వి అర్జీలు స్వీకరించి, వారి సావధానంగా విని వాటి పరిష్కార చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డీఆర్వో వి. విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ అర్.విజయరాజు,ఎస్ సి కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా చర్యలుతీసుకోవాలన్నారు.ప్రజలు అందించే అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. అధికారులు ప్రత్యేక ద ృష్టిసారించి అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

**అందిన అర్జీలు కొన్ని:** పెదవేగి మండలం న్యాయంపల్లి గ్రామానికి చెందిన కొమ్మిన వెంకటేశ్వరరావు తమ

భూసమస్యపై అర్జీని అందజేసి పరిష్కారం తీసుకోవాలని కోరారు. ఏలూరు హనుమాన్ నగర్ కి చెందిన కుక్కర రమాదేవి అర్జీనిస్తూ తన భర్త నరసింహారావు అనారోగ్యంతో మరణించినందున తన జీవనోపాధి కోసం పెన్షన్ మంజూరు



చేయాలని కోరారు. భీమడోలు మండలం ఎం.ఎం.పురంకు చెందిన బుంగ చంద్రరావు అర్జీనిస్తూ తన చేపల చెరువుకు సంబంధించి తనకు ఉన్న భూమి కన్నా తక్కువ ఆన్లైన్ లో నమోదు అయిందని ఈ విషయాన్ని పరిశీలించి మొత్తం భూమి ఆన్లైన్లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలను కోరారు. కైకలూరు మండలం ఆలపాడు చెందిన సుందర కనకదుర్గ అర్జీనిస్తూ తమ భూమి అడంగల్ నందు నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు పవర్ పేటకు చెందిన పిల్ల హరి నారాయణ రావు అర్జీనిస్తూ దెందులూరు మండలం సోమవార్పడు లో భీష్మ పూరి కాలనీలో తమ ఫ్లాట్ సర్వే చేసి అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

## లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు.....**పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక ద ృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..అలాగే గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలు సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 26, కర్నూలు ఆర్డీఓ వద్ద 25,



పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, అటవీశాఖ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మత్స్య శాఖ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఆస్థమా దినోత్సవం

## డా. పొట్టి వెంకట చలమయ్య

**కర్నూలు పల్లె వెలుగు.** ప్రతి సంవత్సరం మే మొదటి మంగళవారం నాడు అంతర్జాతీయ ఆస్థమా దినోత్సవాన్ని గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ ఆస్థమా (%+×చీూ%) నిర్వహిస్తుంది. ఆస్థమా అనేది శ్వాస మార్గాలు దెబ్బతినడం వల్ల వచ్చే దీరకాలిక వ్యాధి. దీనిలో ప్రధానంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దగ్గు, శ్లేష్మం రావడం మరియు ఊపిరి ముడుచుకునే శబ్దం (వీజింగ్) వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వ్యాధి లక్షణాలు రాత్రిళ్లు మరియు చలికాలంలో ఎక్కువ అవుతాయి. ఈ సంవత్సరం అంతర్జాతీయ ఆస్థమా దినోత్సవం సందర్భంగా "ఇన్హేల్డ్ ట్రీట్మెంట్స్ అందరికీ అందుబాటులో ఉండేలా చేయండి" థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఈ థీమ్ ద్వారా, ఆస్థమా ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రాథమిక ఇన్హేల్డ్ మందులను అందుబాటులోకి తీసుకురావడం అవసరమని హైలైట్ చేస్తున్నారు. ఇది వ్యాధిని నియంత్రించడంలో మరియు తీవ్రమైన ఇబ్బందులను నివారించడంలో సహాయపడుతుంది.

**అంతర్జాతీయంగా ఆస్థమా ప్రభాల్యం:** ప్రపంచవ్యాప్తంగా 260 మిలియన్ల మందికి పైగా ఆస్థమాతో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం 4.5 లక్షల మందికి పైగా ఆస్థమా వల్ల మరణిస్తున్నారు. పిల్లలలో ఇది అత్యంత సాధారణమైన దీరకాలిక వ్యాధి (సుమారు 15%).

**భారతదేశంలో ఆస్తమా :** భారత్లో ప్రతి సంవత్సరం దాదాపు 2 లక్షల మంది ఆస్థమా వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. అంతర్జాతీయ ఆస్థమా కేసులలో భారత్ వాటా 13% మాత్రమే అయినప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా చూసుకుంటే ఆస్థమా మరణాలలో మనదేశం వాటా 42-46% ఉంది ఎ ఇది చాలా ఆందోళనకరం.

**ఈ మరణాలు సంభవించడానికి కారణాలు:**

- ఆస్తమా లక్షణాలను సరైన విధంగా గుర్తించకపోవడం మరియు నిర్ధారించకపోవడం - ఇన్హేల్డ్ కార్టికోస్టెరాయిడ్లను సరైన విధంగా ఉపయోగించకపోవడం - చికిత్స పద్ధతులకు అనుసరణ లేకపోవడం -మౌఖిక మందులపై ఎక్కువ ఆధారపడటం - గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందుబాటులో లేకపోవడం - గాలి కాలుష్యం %--% ఇది ఆస్థమా తీవ్రతను పెంచే ప్రధాన కారణం తీసుకోవాల్సిన జాగ్రత్తలు - విజ్ఞానాన్ని పెంపొందించటం, లక్షణాలు, చికిత్స మరియు ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడం - సరైన రోగ నిర్ధారణ %ڡ% చికిత్స ఇన్హేల్డ్ కార్టికోస్టెరాయిడ్ల సరైన వినియోగం, ప్రతి పేషెంట్కి ఇన్హేలర్ వాడే పద్ధతిని పర్యవేక్షించడం పల్మనరీ ఫంక్షన్ టెస్టులు %--% వ్యాధి తీవ్రత అంచనా వేయడంలో ఉపయోగపడతాయి అలర్జీ టెస్టులు %--% కారణమైన అలర్జన్ను గుర్తించడంలో సహాయపడతాయి - గాలి కాలుష్యాన్ని తగ్గించడంపై చర్యలు - మాస్క్ వాడకం, చల్లని గాలికి దూరంగా ఉండటం, శుభ్రత పాటించడం - టీకాలు %--% న్యూమోకాకల్ మరియు ఇన్ఫ్లూయెంజా వ్యాక్సిన్లు వేయించుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం



**కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా . ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 111 ఫిర్యాదులు.**

**కర్నూలు పల్లె వెలుగు...**కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 111 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...** 1) చెత్తబండి ఇప్పిస్తానని చెప్పి రూ. 3 లక్షల 30 వేలు తీసుకొని ధనుంజయ్, జానకీ రాముడులు మోసం చేశారని క్రిష? గిరి మండలం, ఆలం కొండ గ్రామం కు చెందిన బంగారి ఫిర్యాదు చేశారు. 2) రూ. 2 లక్షల విలువ గల కంది పంటను నాశనం చేసి మా కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, లొద్ది పల్లె గ్రామానికి చెందిన మాల మాధమ్మ ఫిర్యాదు చేశారు. 3) 10 ఎకరాల ఆస్తి ని ఇద్దరు కొడుకులు పంచుకున్నారని , ఇచ్చిన పెన్సన్ డబ్బులు కూడా తీసుకుంటున్నారని నాకు జీవనాధారం కల్పించాలని ఆస్పరి మండలం, కైరుప్పల గ్రామానికి చెందిన అంగడిశివమ్మ ఫిర్యాదు చేశారు. 4) కర్నూలు, సంతోషనగర్ దగ్గర ఉన్న విజయనగర్ కాలనీలో మార్ట్ గేజ్ చేసిన ఒక ప్రాపర్టీని అమ్ముతామని చెప్పి కొందరు బ్రోకర్లు అడ్వాన్స్ గా డబ్బులు తీసుకొని చాలా మందికి మోసం చేస్తున్నారని కర్నూలు , బాలజీనగర్ కు చెందిన రహిమాన్ ఫిర్యాదు చేశారు. 5) నేను ఇన్ స్టా గ్రాంలో స్టాక్ మార్కెట్ గురించి ఒక ప్రకటన చూశాను. వాట్సాప్ గ్రూప్ లో లింకు ఇచ్చారు. ఇద్దరు వ్యక్తులు నాతో చాట్ చేసి ఒక యాప్ ఇచ్చి అకౌంట్ నంబర్ ఇచ్చి పెట్టిన పెట్టుబడికి లాభాలు చూపిస్తూ ఆ డబ్బులు ఇవ్వాలంటే ఇన్ కమ్ ట్యాక్స్ శాఖ ధ ృవీకరించడానికి పంపాలని చెప్పి మొత్తంగా రూ. 5 లక్షలు సైబర్ మోసానికి గురి చేశారని కర్నూలుకు చెందిన సునీత ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం పాల్గొన్నారు.



# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు
## ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 8 అర్జీలు



**కర్నూలు పల్లె వెలుగు.** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 8 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను అడిగి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన అర్జీల్లో కొన్ని..** 1. 40వ వార్డు సుబ్బారావు కాలనీ నందు డ్రైనేజీ కాలువ లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు పి.క్రిష?, ఖాజా, అమీర్ బాష తదితరులు విన్నవించారు.

2. తమ అర్హతలు పరిశీలించి టిడ్కో నందు ఇళ్ళు కేటాయించాలని అర్జీదారులం బి.రాజేశ్వరి, యస్.లక్ష్మికాంతమ్మ, బి.యశోద, తదితరులు కోరారు.

# టిడిపి సభ్యత్వం కార్డు కార్యకర్త కుటుంబానికి భరోసా



**బేతంచెర్ల మే 5 పల్లె వెలుగు.** టిడిపి సభ్యత్వం కార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఒక భరోసాలాంటిది అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం బలపాలపల్లె గ్రామంలోని,శ్రీఆంజనేయస్వామి దేవాలయం దగ్గర,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.ఈశ్వరయ్య అధ్యక్షతన, బూత్ నెంబర్ 226,227 లలో,తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పోలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1982 సంవత్సరంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి,పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్త కుటుంబాలకు భరోసా కల్పించాలనే సదుద్దేశంతో సభ్యత్వ కార్యక్రమం తీసుకురావడం జరిగింది.ఆనాడు నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన సభ్యత్వం కార్డు,ఈనాడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే, ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నిధి నుండి రూ 5 లక్షల రూపాయలు బీమా రూపంలో అందించేలా చూస్తానని, ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలూరు నారాయణ,మంత్రి కోటయ్య, ముద్దవరం శేఖర్, గంగాధర్,సంకటి ఏకాంబరం,ఉన్నం శేఖర్, బి.తిరుమలేష్,డి.మద్దిలేటి స్వామి,విషు?,డి.పౌలయ్య దమ్ముంచి సుధాకర్,ఆర్.రాజు తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తగా ఉండాలి

**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు ):**వేసవిలో జర్నలిస్ట్ లు జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ సత్య శ్రీనివాసులు ఆర్ఐ మాధవి రెడ్డి అన్నారు.సోమవారం నంద్యాల నగరంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సత్య శ్రీనివాసులు రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు.






దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు.రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనువాసులు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకుని, రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జర్నలిస్టుల మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు దేవందేర్ రెడ్డి, గంగధర్ రెడ్డి , పి.వెంకటేశ్వర్లు అనుముల శ్రీనివాసులు ,ఎలిజబెత్ రాణీ రాయలసీమ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భూపాల్, రమేష్ ,బాలక ృష? శివ ,చిన్నబుజ్జి , అభిమన్యు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# శివశంకరయ్య దారపు చిత్ర కళ ప్రతిభకు ప్రశంసలు

**మద్రిపాడు మే 05 పల్లె వెలుగు :** చుంచులూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు శివ శంకరయ్య దారపు చిత్ర కళ ను ఉమ్మడి తెలుగు రాష్ట్ర మాజీ కార్మిక శాఖా మంత్రి,ప్రముఖ సినీ నటులు బాబు మోహన్ నెల్లూరు నందలి ఒక వసతి భవనం నందు తిలకించి అభినందనలు తెలియజేశారు.తాను గతంలో ఎప్పుడూ ఇలాంటి దారపు చిత్ర కళను చూడలేదని,ఇందులో దారము ఎక్కడ ప్రారంభించారో,అక్కడే అంతమయ్యే విధముగా చేయుట అదుతేంగా ఉందని ప్రశంసించారు.ఈ సందర్భంగా శివ శంకరయ్య బాబూమోహన్ మరియు వారి కుమారుడు దివంగత పవన్ కుమార్ దారపు చిత్రాలను ఎంతో చక్కగా తయారుచేసి వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయమైన పరిష్కారం చూపాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో : మే 5, పల్లె వెలుగు.** పిజిఆర్ఎస్ లో అందిన ప్రతి అర్జీని క్షుణ?ంగా పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అర్జీలను స్వీకరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ను కలిసి అర్జీని సమర్పించుకునేందుకు పూర్తి అంగవైకల్యం కలిగిన బిడ్డను ఎత్తుకొని వచ్చిన దంపతుల వద్దకు జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి పాప అంగవైకల్యంపై ఆరా తీస్తూ దివ్యాంగుల పెన్షన్ వస్తుందా, ప్రతి నెల ఎంత పెన్షన్ వస్తుంది, ఇప్పుడు ఏ విషయమై మీరు అర్జీని సమర్పించడానికి ఇక్కడికి వచ్చారు అనీ ప్రశ్నించగా మా బిడ్డ నూరు శాతం అంగవైకల్యంతో కదలలేని పరిస్థితుల్లో ఉన్నదని, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు ప్రస్తుతం వస్తున్నదని, వీల్ చైర్ కు, మంచానికే పరితమైన వారికి అందజేసే రూ.15 వేలు పెన్షన్ మంజూరుకు సిఫార్ చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ అర్హతకు కావలసిన ధ్రువపత్రాలను, బిడ్డ యొక్క వాస్తవ పరిస్థితులను పరిశీలించి రూ.15 వేలు మంజూరుకు ఆన్లైన్లో పొందుపరచాలని డిసిహెచ్ఎస్ ను ఆదేశించారు. అలాగే గణపవరం మండలం జల్లి కాకినాడ గ్రామానికి చెందిన మంజుల, ప్రసన్నకుమార్ తమ ఆస్తి వివాదాన్ని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకోవడానికి వరండాలో వేచి ఉన్న సందరరేలో కూడా జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్ళి సమస్యపై మాట్లాడుతూ మంజుల చేతిలోని బిడ్డను చూసి చలించిపోయారు. బిడ్డ ఎదుగుదల లేకుండా భక్త చిక్కిపోయి ఇలా ఎందుకు అన్నాడు, బిడ్డ వయసు ఎంత, ఏమైనా అనారోగ్యం ఉన్నదా అని పలు ప్రశ్నలను అడగడం జరిగింది. బిడ్డ వయసు మూడు నెలలు అని, పుట్టిన దగ్గర నుండి సరైన పోషణ లేనట్లుగా ఉంటుందని బదులిచ్చారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను, హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కోఆర్డినేటర్ ను పిలిచి ఈ బిడ్డ ఎందుకు ఇలా ఉన్నారు, పోషకలేమితో బక్క చిక్కిపోయి ఇంత ఆనారోగ్యంగా ఉండడానికి కారణాలు ఏంటి అని ప్రశ్నిస్తూ, వెంటనే పిల్ల వైద్య నిపుణులకు చూపించి, తల్లి బిడ్డకు అంగన్వాడి కేంద్రం ద్వారా పౌష్టికాహారం అందించటంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు అర్జీల పరిష్కారంలో ఆలక్ష్యం వద్దు.. జిల్లా కలెక్టర్ పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన ప్రతి అర్జీకి నిరీ?త గడువులోపుగా నాణ్యమైన పరిష్కారాన్ని అందజేయాలని అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారానికి వీలు కానీ అర్జీలను క్షేత్రస్థాయిలో వాస్తవ, అవాస్తవాలను క్షుణ?ంగా పరిశీలించి అర్జీదారులకు సంత ృప్తికరమైన పరిష్కారాన్ని చూపించాలని తెలిపారు. తమ శాఖకు సంబంధం లేని అర్జీని వెంటనే సంబంధిత శాఖకు బదిలీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 149 అర్జీలను సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించడం జరిగిందని అన్నారు. అర్జీలలో కొన్ని ఇలా.. పాలకోడేరు మండలం శ ృంగవ ృక్షం గ్రామానికి చెందిన గునుపూడి జోగిరాజు తన పేరు మీద ఉన్న ఇంటిని నా కుమారుడికి రిజిస్టర్ చేయించానని, నా భార్య చనిపోయిన తర్వాత నా కుమారుడు తనను చూడటం లేదని, కావున తన ఇంటిని తిరిగి నా పేరన రిజిస్ట్రేషన్ చేయించవలసినదిగా అర్జీని సమర్పించారు. భీమవరం మండలం తుందుర్రు గ్రామానికి చెందిన చింతలపాటి సూర్యనారాయణ రాజు తనకు 3.5 ఎకరాల సాగుభూమి ఉందని, దానిని రొయ్యల చెరువుగా మార్చి రొయ్యలు సాగు చేసుకుంటున్నానని, నా చెరువు దగ్గరకు వెళ్లే దారికి అనుకుని



పుంత రోడ్డు ఉందని, గ్రామానికి చెందిన పొత్తూరి వెంకటరాజు పుంత రోడ్డును అక్రమించుకుని తన భూమి కూడా కలుపుకున్నాడని ప్రస్తుతం రైతులకు నడక మార్గం లేదని, దయచేసి రైతులకు నడక మార్గం చూపించాలని కోరారు. భీమవరానికి చెందిన కొంబోతుల కస్తూరిబాయి అర్జీ సమర్పిస్తూ, నా ఇంటి కరెంటు వినియోగం 300 యూనిట్లు వచ్చిన కారణంగా నా వితంతు పెన్షన్ నిలుపుదల చేశారని, నా యందు దయ ఉంచి నా వితంతు పింఛను పునరుద్ధరించాలని కోరారు. వీరవాసరం మండలం రాయకుదురు గ్రామానికి చెందిన దుండి మంగమ్మ తనకు 52 సెంట్లు పొలం ఉందని సరిహద్దు రైతు పంటబోది పూడ్చడం వల్ల రెండు సెంట్లు భూమి కోల్పోయానని నాకు సంబంధించిన భూమికి సరిహద్దులు చూపించాలని కోరారు.

భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామానికి చెందిన మందపల్లి వరలక్ష్మి అర్జీని సమర్పిస్తూ నా భర్త అబ్రహం 2023 సంవత్సరంలో చనిపోయారని, వారికి చర్మకారుల పింఛను వచ్చేదని నా భర్త చనిపోయిన నాటి నుండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాని దయవుంచి నాకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, వయోవ ృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గా ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు సైనికులకు సభ్యత్వ భీమాకార్డుల పంపిణీ.

### మధ్యతరగతి కుటుంబానికి అండదండ అన్ని ఆ కార్డుతోనే లభ్యం

### మైనారిటీ నాయకులు ఎస్ డి గౌష్ బాషా



**మర్రిపాడు మే 05 పల్లె వెలుగు. :** మర్రిపాడు మండల కేంద్రంలోని బాలుపల్లి (గుంతపాలెం )ముస్లిం కాలానీలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షులు అరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ ఆధ్వర్యంలో పసుపు సైనికులకు టీడీపీ సభ్యత్వ కార్డులను మైనారిటీ నాయకులు ఎస్ డి గౌష్ బాషా అందజేశారు.ఈ సందర్బంగా మైనారిటీ నాయకులు మాట్లాడుతూ 100రూపాయలు చెల్లించి టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ సంక్షేమ విభాగం ద్వారా కార్యకర్తకు 5లక్షల రూపాయలు వరకు ప్రమాదభీమా సౌకర్యం వస్తుంది.అలాగే కార్యకర్తలకుటుంబాలలోని విద్యార్థుల చదువుకు ఆర్ధిక సహాయం,కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులఉపాధికి సహకారం అందిస్తుందన్నారు.పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాలు, కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే చికిత్సకు ఆర్ధిక సహాయం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముస్లిం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరిధిలో న్యాయం చేస్తాం

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా





**నంద్యాల క్రైమ్ . మే 05 . పల్లె వెలుగు. :**నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం న జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంనకు వచ్చి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావ ృతం కాకుండా చూడాలి.నిరీ?త గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రేపు సాయంత్రంలోగా రైతులకు పరిహారం



**అకాల వర్షాలతో పంట నష్టపోయిన**
**ప్రతి రైతును ఆదుకుంటాం**
**పిడుగుపడి మృతి చెందిన వారికీ సాయం**
**రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి.**
**..కొనడంలేదనే మాట రాకూడదు**
**విపత్తుల సమయంలో అధికారులు**
**మానవత్వంతో వ్యవహరించాలి**
**-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు**
**జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కానారేన్స్...మరో రెండు**
**రోజులపాటు అప్రమత్తంగా ఉండాలని సూచన**
**2,224 హెక్టార్లలో వరి, 138 హెక్టార్లలో**
**ఉద్యాన పంటలకు నష్టం**
**ప్రాథమిక నివేదిక అందించిన అధికారులు**

**అమరావతి, మే 5 :-** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కానారేన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. ఈ సందరరేగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**2,224 హెక్టార్లలో వరిపంట నష్టం** అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు.

**138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం** అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. క ృషా?, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు.

**ధాన్యం కొనలేదనే మాట రాకూడదు** రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ....రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో




కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు.

**అధికారులు మాణవీయ కోణంతో పనిచేయాలి** విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్దమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్ధవంతంగా పనిచేసిన తీరును ఈ సందరరేగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు.

**విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులకు అభినందన** అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో క ృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందరరేగా సీఎం అభినందించారు.


# పచ్చని పంట పొలాలలో హై పవర్ గ్రిడ్

### -రైతులకు అందని నష్టపరిహారం




**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):**నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం తిమ్మనాయుని పేట గ్రామములో పచ్చని పంట పొలాలలో హై పవర్ గ్రిడ్ ఏర్పాటు చేయడం జరుగుతూ ఉన్నది ఊరికి సమీపంలో గల పొలాలలో ఈ హైపర్ ఆది కరెంటు స్తంభాలు వేయడం జరుగుతున్నది.ఈ పొలాలు ప్రస్తుతం ప్లాట్ల వేసుకొని ఇల్లు కట్టుకొనుచున్న ప్రాంతాలలో హై పవర్ గ్రేడ్ స్తంభాలు వేస్తూ ఉన్నారు రైతులకు నష్ట పరిహారం అంతంత మాత్రంగానే ఇచ్చి వేయడం జరుగుతున్నది.ప్రస్తుత ఈ ప్రాంతంలో ఒక్క సెంటు ?1,25,000 ఉంటూ ఉన్నది అటువంటిది హై పవర్ ప్లాంటేషన్ వారు రైతులకు సెంటుకు 45000 వేల రూపాయలు ఇస్తామన్నారు.అది కూడా మొదటి రెండు సెంట్లు మాత్రమే మిగతా భూమికి 22.000 మాత్రమే ఇస్తున్నారు. ఒక్కొక్క హై పవర్ కరెంట్ ఫోన్ కు సంబంధించిన స్థలం 17 సెంట్లు పోతూ ఉన్నది.కాబట్టి ఈ ప్రాంతంలోని హై పవర్ గ్రిడ్ వలన నష్టపోతున్న రైతులందరికీ సెంటుకు 45 వేల రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున కలెక్టర్ కి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .కనుక దీని మీద ప్రభుత్వ అధికారులు చొరవ చూపి హై పవర్ గ్రిడ్ వలన నష్టపోయిన రైతులందరికీ సెంటుకు 45 వేల రూపాయలు ఇవ్వాలని అధికారులను కోరారు .లేనిపక్షంలో తిమ్మనాయుని పేటలోని రైతన్నల ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పేరు సోముల రైతు సంఘం మండల కన్వీనర్ ఏ అబ్రహం బాధితుల రైతులు వీర రాఘవరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాటగిరి నరసింహస్వామి జీర్ణోద్ధరణ సంప్రోక్షణ,నూతన విగ్రహాల ప్రతిష్ట



**నంద్యాల ప్రతినిధి. మే 05 . (పల్లె వెలుగు. ):**గోస్పాడు మండలం తేళ్ళపురి గ్రామం నందు భక్తులు కొలిచే కొంగు బంగారముగా స్వయంభువుగా వెలసియున్న శ్రీ యాటగిరి నరసింహస్వామి భక్తులను అనుగ్రహిస్తూ వారి కోరికలను తీరుస్తూ కాపాడుతున్నారు.వధాన్యులైన భక్తులు, గ్రామస్తుల సహాయ సహకారములతో నూతనముగా గుడి జీరో?దరణ మరియు నూతన విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు 6,7, 8 తేదీలలో గ్రామ పెద్దలు అంగరంగ వైభవముగా నూతన విగ్రహాల ప్రతిష్టను, వేదమూర్తులైన బ్రహ్మశ్రీ తాటిపాటి వెంకటరమణ శర్మ ఆచార్య బ ృందం చేత ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు హెూమములు, మహాబాలి, మహాపూర?హుతి, దేనుదర్శనములు, మహామంగళ హారతి, తీర్థప్రసాదాలు జరుగుతున్నాయని ఆలయ పెద్దలు తెలిపారు.కోరి వచ్చిన భక్తులకుఉదయం అల్పాహారము,భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని భక్తులు అందరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పెద్దలు తిరుపతి.తిరుపతి, తిరుపతి.సుబ్బారాయుడు, కథాల, శ్రీనివాసులు, కథాల. వెంకటయ్య,పాశం వెంకటయ్య, తిరుపతిరామచ్చేంద్రుడు,తిరుమల నడిపి నరసింహుడు, కథల బాలయ్య ఎద్దుల,ఓబులేసు , ఓబులేసు, మిగతా పెద్దలు కోరారు.





# నంద్యా సేవా ప్రగతి లయన్స్ క్లబ్ కు రాష్ట్రస్థాయి అవార్డు

### -లయన్ పెసల శ్రీకాంత్ కు మల్టిపుల్ రాష్ట్ర అవార్డు

**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):**నంద్యాల జిల్లా కేంద్రంలోని సర్వజన వైద్యశాలకు వచ్చే వందలాదిమంది రోగుల సహాయకులకు సేవా ద ృక్పథంతో ప్రతిరోజు మధ్యాహ్నం,రాత్రి భోజనం వసతి కల్పిస్తున్న నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు దక్కాయి.పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లయన్స్ క్లబ్ ల సమాఖ్య చైర్ పర్సన్ డి శ్రీ శాంతి ఆధ్వర్యంలో మల్టిపుల్ డిస్ట్రిక్ట్ (316) 9వ మల్టిపుల్ కన్వెన్షన్ అడబాల గార్డెన్స్ లో ఈనెల 2,3, 4వ తేదీల్లో అట్టహాసంగా నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల నుంచి లయన్స్ సభ్యులు, లయన్స్ నాయకులు ,అంతర్జాతీయ స్థాయి నాయకులు హాజరయ్యారు. పాలకొల్లు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను అభినందించారు.చివరి రోజు మల్టిపుల్ అవార్డు 2023-24,2024 - 25 సంవత్సరాలకు ఉత్తమ సేవ క్లబ్ లు, ఉత్తమ సేవా ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను ప్రకటించి అందజేశారు.ఇందులో లయన్ ఆఫ్ ది మల్టిపుల్ అవార్డు 2023 - 24 అవార్డు లయన్ పీఎంజేఫ్ పెసల శ్రీకాంత్ కు నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ కు దక్కింది.బెస్ట్ రిలీవింగ్ ది హంగర్ ప్రోగ్రాం కింద ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద నంద్యాల సేవా ప్రగతి లైన్స్ క్లబ్ కు అభినందిస్తూ అవార్డ్ అందజేశారు.అప్పటి మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ వంకా రవీంద్రనాథ్ చేతుల మీదగా అవార్డు ను అందజేశారు.బెస్ట్ జి ఎల్ టి కోఆర్డినేటర్ 2024-25 ఆఫ్ మల్టీపుల్ డిస్ట్రిక్ట్ 316 అవార్డు ను లయన్ పెసల శ్రీకాంత్ కి ప్రస్తుత మల్టిపుల్ చైర్మన్ దామర్ల శాంతి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మూడవ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎండార్స్ విజయ్ కుమార్ రాజు, ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఎండార్స్ సుభాష్ బాబు, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ ఏ వి ఆర్ ప్రసాద్, డిస్టిక్ గవర్నర్ మాఘం గౌతమ్, డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ యిల్లూరు గోపాలక ృష?,వీడిజి-1 విరూపాక్ష,,నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు పత్తి గిరిబాబు, డిస్టిక్ చైర్మెన్ రవి ప్రకాష్, నంద్యాల లయన్స్ క్లబ్ నిజాముద్దీన్,కార్యదర్శి శిరిగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# 11 మంది రైతులకు 32.71 ఎకరాల డి నోటిపై పత్రాల పంపిణీ





**-దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం**

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):** చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీరకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 11 మంది రైతులకు డీనోటిపై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీరకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిపై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి 11 మంది రైతులకు 32.71 ఎకరాల విస్తీర?ం గల డి నోటిపై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 %ూ%1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ?ంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి క ృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిపై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ పోర్టల్ లో అప్డేట్ చేయడంతో పాటు డీనోటిపై పత్రాలు ఇచ్చిన నిషేధిత భూముల నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. దీరకాలిక భూ సమస్య బాధితులైన 11 మందికి కలెక్టర్ డి నోటిపై పత్రాలను అందజేశారు. అందులో సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామ నివాసి నాయక్ నజీర్, %ం/శీ%.నబీ సాహెబ్, సర్వే నంబరు.143 లో 4.27 ఎకరాలు, సిరివెళ్ల మండలం, బోయలకుంట గ్రామ నివాసి కంచర్ల వీరారెడ్డి, సర్వే నంబరు.506 లో 1.48 ఎకరాలు, నంద్యాల అర్బన్ మండలం, మూలసాగరం గ్రామ నివాసి ఎన్.రవికాంత్ రెడ్డి, సర్వే నంబరు.684-బి1ఎలో 0.25 ఎకరాలు, సర్వే నంబరు.687-2ఎలో 0.22 ఎకరాలు, రుద్రవరం మండలం, ఎర్రగుడిదిన్నె గ్రామ నివాసి ఆలమూరు పెద్దకేశవులు, ఆలమూరు చిన్నకేశవులు %ం/శీ%.చెన్నయ్య, సర్వే నంబరు.489-3లో 2 ఎకరాలు, సర్వే నంబరు.489-4లో 0.21 ఎకరాలు, నంద్యాల రూరల్, చాపిరేవుల గ్రామ నివాసి ఎర్రబోలు బ్రహ్మేశ్వర రెడ్డి, సర్వే నంబరు.183/1ఎలో 0.67 ఎకరాలు, ఆళ్లగడ్డ మండలం, పి.చింతకుంట్ల గ్రామ నివాసి ఈడిగ పెద్ద నరసింహుడు, %ం/శీ%.ఈ.చిన్న నరసింహుడు, సర్వే నంబరు.501/ఎలో 2.44 ఎకరాలు, కొలిమిగుండ్ల మండలం, తొల్లమడుగు భానుముక్కల గ్రామ నివాసి మొలకల గోపాల్ రెడ్డి, మొలకల లక్ష్మీదేవి, సర్వే నంబరు.619/1 లో 2.11 ఎకరాలు, బనగానపల్లె మండలం, క ృష?గిరి గ్రామ నివాసి చింతమాను మద్దిలేటి, సర్వే నంబరు.163లో 1.51 ఎకరాలు, బనగానపల్లె మండలం, క ృష?గిరి గ్రామ నివాసి ఈడిగ సుబ్బమ్మ, సర్వే నంబరు.17లో 6.50 ఎకరాలు, బనగానపల్లె మండలం, బనగానపల్లె గ్రామ నివాసి కె.గుర్రెడ్డి, %ం/శీ%.లేట్ గురెడ్డి, నాగ పినాకిని రెడ్డి, %ం/శీ%.లేట్ నాగేశ్వర రెడ్డి, సర్వే నంబరు.153-1ఎలో 2.50 ఎకరాలు, మిడ్తూరు మండలం, రోళ్లపాడు గ్రామ నివాసి బిడుగు %ం/శీ%.మున్నయ్య, సర్వే నంబరు.618/1లో 8.55 ఎకరాలకు డి నోటిపై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని, భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు క ృతజ్ఞతలు తెలిపారు.

# రెవెన్యూ ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

**-రీఓపెన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి అత్యధికంగా ఉన్నాయని విథిన్ ఎస్ఎల్ఎ లోగా పరిష్కరించేందుకు ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్, డిఆర్వో రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ఫిర్యాదుల అత్యధికంగా ఉన్నాయని వీటన్నిటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను ఆదేశించారు. అర్జీదారుల ఫిర్యాదులను సరిగ్గా రెడ్రస్ చేయని కారణంగా 77 దరఖాస్తులు రీఓపెన్ అయ్యాయని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో 25 రెవెన్యూ, 11 సర్వేకు శాఖకు సంబంధించినవి ఉన్నాయని ప్రతిరోజు టెలికానారేన్స్ తీసుకొని క్లియర్ చేసేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై అర్జీదారుల అభిప్రాయ సేకరణకు సంబంధించి నాలుగు సచివాలయాలు ఇంతవరకు అభిప్రాయ సేకరణ ప్రారంభించకపోవడానికి గల కారణాలు ఏంటని కలెక్టర్ డిఎల్డిఓ, డిప్యూటీ సీఈఓ ను ప్రశ్నిస్తూ అభిప్రాయ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సర్వేలలో భాగంగా పెండింగ్ లో ఉన్న 102 మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా, సిటిజన్ ఈ-కేవైసీ 1.20



లక్షలు, 996 మంది వర్క్ ఫ్రం హెూం డేటా, చిల్డ్రన్ వితౌట్ ఆధార్ 5554, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 72 వేలు పెండింగ్ లో ఉన్నాయని వీటన్నిటిని త్వరితగతిన సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# నమస్తే'తో వ్యర్థ పికర్స్‌కు గుర్తింపు




**నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి**

**కర్నూలు పల్లె వెలుగు**....కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజేడ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకం వ్యర్థాలను ఏరుకునే పికర్స్‌లకు గుర్తింపును ఇచ్చి, ప్రభుత్వాల పథకాల సద్వినియోగానికి ఎంతగానో దోహదపడుతుందని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ డా. కె.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో 'నమస్తే' కార్యక్రమ ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందరరేగా ప్రజారోగ్య అధికారి మాట్లాడుతూ.. వ్యర్థాలను సేకరించే వ్యక్తులు (వేస్ట్ పికర్స్), పారిశుద్ధ్య కార్మికులను (సఫాయి కర్మచారి) అధికారికంగా గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నమస్తే పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించాయన్నారు.

వ్యర్థాలను సేకరించే వ్యక్తులకు సురక్షితమైన, గౌరవప్రదమైన, స్థిరమైన జీవనోపాధిని అందించడం జరుగుతుందని, ఇందుకోసం గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ చేయించడం వంటివి చేపట్టాల్సి ఉంటుందన్నారు. నమస్తే వెబ్సైట్లో ప్రొఫైల్ పెట్టాక వారికి అధికార గుర్తింపు వస్తుందన్నారు. తద్వారా వారికి భద్రత, భరోసా కల్పించడంతో పాటు వారి సామర్థ్యాన్ని పెంపొందించడానికి వ ృత్తి నైపుణ్యం మెరుగుదలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లు, ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం పొందవచ్చని, వ్యర్థాలను సేకరించే వాహనాల కొనుగోలుకు రూ.5 లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలు పొందవచ్చన్నారు. కాబట్టి వ్యర్థాలను సేకరించేవారు ప్రభుత్వాల నుండి ప్రయోజనాలు పొందేందుకు నమస్తే పథకంలో నమోదు కావాలని కోరారు. దీని కోసం స్థానిక శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేదా నమస్తే కార్యక్రమం ఆర్ఓ 9492469964 నెంబర్‌కు కాల్ చేయవచ్చని ప్రజారోగ్య అధికారి సూచించారు. అనంతరం క్యాంపులో పాల్గొన్న దాదాపు 100 మంది వెస్ట్ పికర్స్ తమ ప్రొఫైల్ నమోదు చేసుకుని, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా కొరకు దరఖాస్తు చేసుకున్నారు. అంతకన్నాముందు పికర్స్‌కు నమస్తే కార్యక్రమంపై నమస్తే కార్యక్రమ (స్వఛ్ఆంధ్ర కార్పొరేషన్) స్టేట్ కోఆర్డినేటర్ అనిల్, ప్రాజెక్ట్ డైరెక్టర్ చిట్టిబాబులు అవగాహన కల్పించారు.

# బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనం ప్రారంభించిన




**జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి**

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే 5:పల్లె వెలుగు.** బాలల సంపూర? ఆరోగ్య రక్ష వాహనాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం ఆవరణలో జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయ అధికారి డా. పాల్ సతీష్ కుమార్, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ ఆర్.మాలినిలతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రీయ బాల సురక్షా రక్ష కార్యక్రమంలో భాగంగా బాలల సంపూర? ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా, బాలల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి కూడా ఇది సహాయపడుతుందన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రల ద్వారా గుర్తించిన లోపల గల పిల్లలను వారికి దగ్గరలో గల ఏలూరు మరియు జంగారెడ్డిగూడెం నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం లకు చికిత్స కోసం తీసుకువచ్చి మరల తిరిగి దింపే విధముగా ఉచితంగా సేవలు అందించే విధంగా ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రినకు రెండు వాహనములు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో పుట్టుక లోపములు గల పిల్లలను ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి కి తీసుకువెళ్ళి అక్కడ చికిత్స అందించి మరల తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దించే ఈవాహనాలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే శిశు సంక్షేమ శాఖ వారిని సమన్వయం చేసుకుని అందరు చికిత్సలు పొందేవిధంగా ఏర్పాట్లు చేయాలినీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, ఐసీడీ ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శారద, ఆర్ బి ఎస్ కె జిల్లా ప్రోగ్రాం అధికారి కే నరేంద్ర క ృష?, జిల్లా మేనేజర్ బొప్పన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో స్టేట్ ప్రెసిడెంట్ దస్తగిరి రెడ్డి కీ ఎ పి ఎం సి ఎ సభ్యుల వినతి

**ఆళ్లగడ్డ ప్రతినిధిమే5,పల్లె వెలుగు.** ఎపి ఎన్ జి వోస్ రాష్ట్ర అధ్యక్షులుదస్తగిరి రెడ్డి, ఆళ్లగడ్డతాలూకా అధ్యక్షులు నాగార్జున రెడ్డి లను ఎపి ఎంసిఎ సభ్యులు సోమవారం కలిసి తమకు మద్దతు కోసం వినతిపత్రం సమర్పించారు. అందుకు వారు స్పందించి మీకు ఖచ్చితంగా సపోర్ట్ చేస్తామని, మీ తరపున మేము సి ఎఫ్ డబ్ల్యూ ఆఫీస్ లో మాట్లాడతామని, అలాగనే స్టేట్ అసోసియేషన్కు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ, ఏపీ ఎంసీఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అశోక్, సాయి ప్రణీత్ మనీషా పద్మజ జ్యోతి, సల్మా, బ్రహ్మ, తేజ, విమల తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ లరద్దు కోరుతూ మే 20 నా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):** కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు నష్టం కలిగించే 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని 2025 మే 20వ తేదీన జరుగు దేశవ్యాపిత కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నంద్యాల పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసురత్నం అధ్యక్షతన సిఐటియు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న 44 కార్మిక చట్టాలన్నీ బ్రిటీష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేసే పద్ధతిలో 44 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోడ్ లు గా విభజించి కార్మికులను పెట్టుబడిదారుల కు, పారిశ్రామికవేత్తలకు కట్టు బానిసల్లాగా పని చేసే లాగా చేస్తున్నాయని పార్లమెంట్లో నామమాత్రంగా చర్చ కూడా జరపకుండా బిజెపి ప్రభుత్వం బిల్లుకు కాంగ్రెస్ టిడిపి వైఎస్ఆర్సిపి కూడా మద్దతు ఇచ్చాయని పార్లమెంట్లో వామపక్షాలు, డీఎంకే మాత్రమే వ్యతిరేకించాయని లేబర్ కోడ్స్ వల్ల కార్మిక వర్గానికి అన్యాయం జరిగితే సివిల్ కోర్టుల కు వెళ్లే హక్కు కోల్పోతుందని కార్మికుల హక్కుల కాలా రాయడానికే లేబర్ కోడ్స్ తీసుకొస్తున్నారని లేబర్ కోడ్ లు అమలు జరిగితే వేతనాల చెల్లింపు చట్టం రద్దమవుతుందని, కనీస వేతనాలు చట్టం రద్దు, అవుతుందని బోనస్ చెల్లింపు చట్టం సమాన పనికి సమాన వేతన చట్టాలు రద్దు అవుతాయని అన్నారు. వీటన్నిటినీ నిర్వీర్యం చేయడానికి బిజెపితో పాటు కార్పొరేట్ లు ఆదాని, అంబానీ రిలయన్స్, టాటా, బిర్లా లకు దాసోహం చేసేందుకే వారికి అనుకూలంగా లేబర్ కోడ్ లు తెచ్చిందని యావత్తు కార్మిక చట్టాల్లో సారాన్ని పిండి సారం లేని లేబర్ కోడ్స్ పిప్పిని మన ముందుకు తీసుకురావడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో పార్లమెంట్లో తమకు ఉన్న మెజార్టీతో లేబర్ కోడ్ ల ను ఆమోదం ముద్ర వేసేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటే పార్లమెంటు బయట కార్మిక సంఘాలుగా ప్రతి సంవత్సరం సమ్మెలు సాగిస్తుంనాయని జైలు బరో లాంటి భారీ పోరాటాలు సాగిస్తున్నామని ఫలితంగా ఇప్పటివరకు కేంద్రం వెనక్కు తగ్గవలసి వచ్చిందన్నారు. గత నాలుగేళ్లలో అమలు చేయలేక పోయింది ఇది కార్మిక వర్గ ఐక్య పోరాటంగానే చేసాము మరలా బిజెపి కేంద్ర ప్రభుత్వం తమ ప్రయత్నాలను ముమ్మరం చేసింది లేబర్ కోడ్ లు అమలు చేయటానికి రంగం సిద్ధం చేస్తుందని దీని అడ్డుకోవడానికి కార్మిక వర్గాన్ని నిరవధిక పోరాటాలకు సిద్ధం కావాలని లేబర్ కోఢ్ ల కు వ్యతిరేకంగా జరిగే సమరశీల పోరాటాల్లో కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించేందుకు 2025 మే 20న సార్వత్రిక సమ్మెకు దేశవ్యాప్తంగా 10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని ఇందులో సిఐటియు,ఐ ఎన్ టి యు సి, ఎ ఐ టి సి, హెచ్ ఎం ఎస్, ఏ ఐ యు టి యు సి, టి యు సి సి, ఏ ఐ సి సి టి యు, ఎల్ పి ఎఫ్, యు టి యు సి, లాంటి దేశవ్యాప్త కార్మిక సంఘాలు ప్రతిష్టత్మకంగా తీసుకున్న ఈ సమ్మెను కార్మిక వర్గం ఐక్యంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కేఎండి గౌస్, ఎల్లయ్య, తిరుపతయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి లు వెన్న.బాలవెంకట్, డి.లక్ష్మణ్ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.నాగమణి, జి.రమణ కుమారి, రాము నాయక్, వెంకట్ లింగం జిల్లా నాయకులు భాస్కర్, మధు , పద్మ, గోపాలక ృష?, పుష్పవతి తోపాటు జిల్లా వ్యాప్తంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నగర పంచాయితీ కార్యాలయం దగ్గరబహిరంగ వేలము పాటలు.



**బేతంచెర్ల మే5 ( పల్లె వెలుగు. ).** 2025 %ు% 2026 వ వత్సర మునకు బేతంచెర్ల నగర పంచాయితి వారి దినసరి మరియు వారపు సంతమార్కెట్,, బండ్ల మెట్ట, కబేలాల రుసుములు వసూలు చెయుటకు మే 6 వతేది మంగళవారం పదిన్నర గంటలకు బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం నందు కమిషనర్ హరిప్రసాద్ లేదా వారిచే ఉత్తర్వులు పొందిన వారిచే గానీ ఈ వేలములు బహిరంగముగా నిర్వహింప బడును. పూర్తి వి వరములకు నగర పంచాయితి పని వేళలలో రెవెన్యూ అధికారిని సంప్రదించ వచ్చునని బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ ప్రకటన ద్వారా తెలిపారు.

## జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి ఆధ్వర్యంలో శాలువా కప్పి అభినందించారు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు. ప్రతినిధి మే 5** చలో పిఠాపురం కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించి పార్టీ బలోపేతం కోసం క ృషి చేస్తున్నటువంటి జనసేన పార్టీ సీనియర్ నాయకులు జీవి రమణ ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి ఆధ్వర్యంలో నేడు పొద్దుటూరులోనీ తన కార్యాలయంలో శాలువా కప్పి అభినందించడం జరిగింది. ఈ సందరరేగా జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం ఎటువంటి త్యాగాలు చేయడానికి అయినా వెనకాడ బొమని మని అన్నారు. పార్టీ అభివ ృద్ధి కొరకు జీవి రమణ సేవలను అభినందించ తగ్గ విషయమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు క ృష?య్య యాదవ్, దేవానంద్, సంజీవ్, సుబ్బారెడ్డి, రవి శంకర్ పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 46 వినతులు. కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతిచీఫ్ బ్యూరో మే 5పల్లె వెలుగు.** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 46 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా నలుగురు తమ సమస్యలు తెలుపగా, 42 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునిక ృష?లు పాల్గొని అనాథ శవాలను తరలించేందుకు వాహన ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ భవాని నగర్ నందు యు డి ఎస్ బ్లాక్ అయి రోడ్లపై నీరు వెళుతున్నాయి పరిష్కారం చూపాలని, మాస్టర్ ప్లాన్ రోడ్లలో డివైడర్లలో ఉన్న మొక్కలకు నీరు పట్టాలని, రోడ్లకు ఉన్న బోర్డు లు సరి చేయాలని, డబుల్ డెక్కర్ బస్ వినియోగంలోకి తీసుకు రావాలని, తిమ్మినాయుడు పాలెం రోడ్డు పక్కన చిన్న షాపు ఉందని అక్కడికి చేరిన కొంతమంది అంబేద్కర్ విగ్రహం వద్ద మద్యం తాగి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ బంక్ తొలగించాలని, కారుణ్య నియామకంలో ఉద్యోగం ఇప్పించాలని, తమ ఇంటిపక్కన స్థలం కోర్టులో ఉందని అయినా గోడ నిర్మిస్తున్నారు పరిశీలించాలని, టి.కె.స్ట్రీట్ నందు చెత్త వేస్తున్నారు చర్యలు తీసుకోవాలని, కె.బి.లేఔట్ నందు నగరపాలక సంస్థ స్థలం అపరిశుభ్రమగా ఉండడంతో పాములు వస్తున్నాయి శుభ్రం చేయాలని, రాఘవేంద్ర నగర్ నందు ఇంటి పక్కన కుళ్ళిన వ్యర్థాలు వేస్తున్నారు పరిష్కరించాలని, శంకర్ కాలని లో యు డి ఎస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వితంతు పింఛను మంజూరు చేయించాలని, ఎస్. కె.ఫాస్ట్ ఫుడ్ పక్కన సందులో చెట్టు కొమ్మలు ఎక్కువగా ఉండడంతో వాహనాలు వెళ్ళేందుకు ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారని తెలిపారు.

# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఫరూక్ కు వినతిపత్రం



**నంద్యాల ప్రతినిధి. మే 05 .పల్లె వెలుగు.**:నంద్యాల ... గత ఎనిమిది రోజులుగా నంద్యాల బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందర రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రి ఫరూక్ ఆహ్వానం మేరకు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) వద్దకు వచ్చి వారి సమస్యలను వినతి పత్రం రూపంలో మంత్రి ఫరూక్ కు విన్నవించుకున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు .ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 2019 నుండి గ్రామీణ ప్రాంతాలలోని ఉపకేంద్రాలలో బీఎస్సీ నర్సింగ్ పట్టభద్రులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లుగా నియమించారని గ్రామీణ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలతో ప్రజారోగ్య వ్యవస్థలను బలపరుస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విస్మరించిందని ఆరు సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత , ఆర్థిక భద్రత లేదని , జీతాల విషయంలో తీవ్ర నిరాశ వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఎదురైందన్నారు . గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తున్న తరుణంలో మా సమస్యను కూడా పరిష్కరిస్తారని ఉద్దేశంతో మంత్రి ఫరూక్ ఆహ్వానం మేరకు (రాజ్ టాకీస్) కి వచ్చి వారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందరరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నిన్న ప్రభుత్వ కార్యకలాపాల రిత్య ప్రభుత్వ ఆసుపత్రి వైపు వెళుతుండగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల రిలే నిరాహార దీక్షను చూడడం జరిగిందని వెంటనే మా సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవలసిందిగా కోరగా



కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మంత్రి ఫరూక్ కి కలిసి మా సమస్యను విన్నవించుకుంటాం అని తెలపడంతో వెంటనే నేను స్పందిస్తూ సమస్యలను తెలుపవలసిందిగా తెలియజేయడం జరిగిందన్నారు . కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది ఈ సందరరేగా మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పై అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , ఉర్దూ డిఐ అస్మద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే వారోత్సవాల్లో భాగంగా కార్మికులకు ఆటలు పోటీలు బహుమతుల ప్రధానం



**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు.):** 139 వ మే డే వారోత్సవాలలో భాగంగా నంద్యాల పట్టణంలోని టేక్కె సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులకు ఇసుక మోసే పందెం అదేవిధంగా తాడు లాగే పందేములను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్,కె మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం పాల్గొనడం జరిగింది.అనంతరం గెలుపొందిన కార్మికులకు సివిల్ సప్లై అధికారి ప్రసాదు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి.కార్మికులకు హక్కులు లేకుండా చేయాలని చూస్తే సహించేది లేదని ఎనిమిది గంటల పని విధానాన్ని ఎత్తివేయాలని చూస్తే మే డే స్ఫూర్తితో కొనసాగించేలా అమలయ్యేలా పోరాటం ఉద ృతం చేస్తామని పెట్టుబడుదారులకు కార్పొరేషన్ వత్తాసు పలికే దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా కార్మికులమంతా ఐక్యమై పోరాటాన్ని ఉధ ృతం చేసి కార్మికుల జోలికి వస్తే రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

# కార్మికుల హక్కుల సాధనకై ఐక్య పోరాటాలు

## సిఐటియు ప్రధాన కార్యదర్శి చిన్న రహిమాన్



**ప్యాపిలి, మే 05.( పల్లె వెలుగు. ) :** ప్రపంచ కార్మిక 139వ వారోత్సవాలు పురస్కరించుకొని జలదుర్గం గ్రామంలో సి. ఐ. టీ. యు జెండాను యు.టి.ఎఫ్ నాయకులు రామ్మోహన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి చిన్న రహిమాన్, డిప్యూటీ కార్యదర్శి పద్మశాలి శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులతో ఆనాడు కట్టు బానిసలుగా శ్రమ దోపిడి జరుగుతున్న తరుణంలో కార్మికులకు 8 గంటల పని విధానం కొరకు పోరాటం చేయడం, మార్కెట్లో యాజమాన్యం కు కార్మికులకు జరిగిన పోరాటంలో అమరులైన కార్మికుల రక్తతర్పణంతో ఉదపించినదే ఈ ఎర్రజెండా అని అన్నారు. ఈ మేడే దినోత్సవం అనగా ప్రపంచ కార్మికుల దినోత్సవం అని వారన్నారు.ఆనాడు కార్మికుల రక్త తర్పణం తో సాధించిన ఈ మేడే ప్రపంచవ్యాప్తంగా మేడే గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అయితే ఈనాడు పెట్టుబడిదారులు వారి స్వలాభాల కోసం 8 గంటల పని విధానాన్ని రూపు మాసేందుకు పాలక ప్రభుత్వాలను తమ చెప్పు చేతుల్లో ఉంచుకొని కార్మిక శ్రామికుల శ్రమ దోపిడి చేయించుకోవడానికి ఎన్నో కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం కార్మిక రంగాల్లో పనిచేసే వారికి నెలకు 26 వేలు రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు జీవో జారీ చేసినా, ఈ పాలకవర్గాలు పెడచెవిన పెడుతూ నిర్లక్ష్యంగా కార్మికు వ్యవస్థలు ముప్పు తిప్పలు పెడుతూ బెదిరింపులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ సీనియర్ నాయకులు గంగాధర్, వీఆర్ఏ నాయకులు నబిరసూల్, ఆశా వర్కర్లు పిరంబి, లక్ష్మీదేవి, మధు, ఈశ్వరయ్య, నారాయణ,మాసూం వలి, ప్రతాప్, కొట్టం భాష, ఎద్దుపేంట భాష, గుండాల మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి







## రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ..

**అనంతపురం(పెనుకొండ) : చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు.** కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ పట్టణంలోని ఐ సి డి ఎస్ కార్యాలయం నందు గర్భిణీలకు పౌష్టికాహారం, చిన్నారులు కు అన్నప్రాసన చేసిన మంత్రి సవిత. ఈ సందరరేగా మంత్రి సవిత మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని మంత్రి తెలిపారు.. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్ లు కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు."ఈ కార్యక్రమంలో అధికారులు,మున్సిపల్ కమిషనర్ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు,వెలుగు సభ్యులు, వెలోరే సిబ్బంది మరియు మహిళ పోలీసులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్దతు ధరకు కొనుగోలులో రాయలసీమ రైతాంగం పట్ల వివక్ష వీడండి

## -రైతులను చులకనగా చూడొద్దు

**నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):**రైతుల నుంచి జొన్నల కొనుగోలు పట్ల ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య వైఖరితో ఉందని బొజ్జా దశరథ రామిరెడ్డి తీవ్రంగా స్పందించారు.సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ జొన్న దిగుబడులు బాగా తగ్గి నష్టాలలో ఉన్న రైతాంగానికి మద్దతు ధర కూడా లభించని సంధరరేలో ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతు సంఘాలు, రైతులు ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన విషయాన్ని బొజ్జా గర్తుచేసారు. కాని పంట వచ్చిన రెండు నెలల తరువాత కొనుగోలు నిర?యాన్ని ప్రకటించిన ప్రభుత్వం, కొనుగోలు కేంద్రాలను తెరవడానికి నెల రోజులు తీసుకోవడం రాయలసీమ రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం అని బొజ్జా పేర్కొన్నారు. పంట వచ్చిన మూడు నెలల తరువాత రైతుల నుంచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం అందుకు తగ్గట్లుగా జొన్నలను సేకరించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. గోదాములకు తీసుకొచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేయకుండా రోజుల తరబడి నిలిపివేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేసారు. ఈ చర్యలతో రైతులు గోదాముల దగ్గరే నిద్రాహారాలుమాని కాపలా వుండవలసి రావడంతో శారీరక అలసటతో పాటు, వాహనాల కిరాయి పెరగడం వలన రైతులకు అదనపు ఆర్థిక భారం పడటం బాధాకరమని బొజ్జా పేర్కన్నారు. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలలో ధాన్యాన్ని విజయవంతంగా సేకరిస్తున్న ప్రభుత్వం రాయలసీమలో జొన్నల సేకరణ పట్ల పూర్తి ఉదాసీనంగా వ్యవహరించాడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.కొనుగోలు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన రోజుల తరబడి రైతులు గోదాముల దగ్గర సరియైన వసతులు లేక దయనీయమైన స్థితిలో పడిగాపులు కాస్తున్నారు. ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతుల పట్ల చులకనగా వ్యవహరిస్తున్నారనీ.. ఇది మంచి పద్ధతి కాదని ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ఇచ్చే విలువ ఇదేనా అని బొజ్జా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై తక్షణమే ప్రభుత్వం స్పందించి జొన్నల కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని బొజ్జా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.



# విగ్రహప్రతిష'కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కొత్తపల్లి పల్లె వెలుగు.**మండలం లోని సింగరాజుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్ర స్వామి కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి. పరివార దేవతల నాభిశిల 'విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని గ్రామపెద్దలు సోమవారం తెలిపారు. 7వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనము, యాగశాల ప్రవేశం, పంచగవ్య ప్రాశన, ఎళీళీత్వీకరణం, కంకణధారణ, ఆఖండప్రజ్వలన, ప్రధానకలశ స్థాపన, సర్వదేవతా ఆవాహనం, యంత్ర పూజ, నైవేద్యం, మంత్ర పుష్పం, నీరాజనం, సాయంత్రం అంకురారోపన, అగ్ని ప్రతిష్టాపనం, శాంతి హెూమం. జలాధివాసం, ప్రదోష పూజ మ ృత్యగ్రహనం, నైవేద్యం, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం. ఆశీర్వచనం జరుగును. 8వ తేది గురువారము గణపతి పూజ, ప్రభాతపూజ, అభిషేకాలు, మంత్ర జపములు, దీక్షాహెూమం. ఆవాహితదేవతా హెూమాలు, భక్తుల చేత సామూహిక హెూమాలు జరుగుతాయని తెలిపారు. సాయంకాల సమయమున స్వామి వార్ల విగ్రహ గ్రామోత్సవము నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాత్రి ధనాదివాసం. శయ్యాదివాసం పుష్పాధివాసం, రక్షాహెూమం, దీక్షాహెూమం ప్రదోషపూజ, మంగళ హారతి, పుష్ప నీరాజనం. తీర్థప్రసాద వినియోగం. ఆశీర్వచనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 9 వ తేది శు క్రవారము ఉదయం ప్రభాతపూజ, గణపతిపూజ, విగ్రహాలకు, యంత్రాలకు అభిషేకం, కర్పూరహారతి, హస్తానక్షయుక్త మిధున లగ్నము నందు యంత్ర ప్రతిష్ట ప్రాణ ప్రతిష', విగ్రహ ప్రతిష', కక్షజ్వాల కూష్మాండ బలిప్రధానం. ప్రధాన దేవతా హెూమం, పూరా?హుతి, ఆశీర్వచనం, మహా మంగళహారతి. అన్నశాంతి కార్యక్రమాలు. మధ్యాహ్నం శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవము రాత్రి శ్రీ కామాక్షి సమేత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి కళ్యాణ మహెూత్సవము నిర్వహించబడునని పేర్కొన్నారు. మండల ప్రజలు, భక్తులు అందరూ విగ్రహప్రతిష్టను విజయవంతంచేసి స్వామివారి క ృషా?కటాక్షములు పొందుకోవాలని తెలిపారు.

# శ్రీ నారాయణ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



## ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలి

**కడప పల్లె వెలుగు. ప్రతినిధి మే 5** విద్య సంవత్సరం ప్రారంభం కాకముందే అక్రమ అడ్మిషన్స్ కోసం సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న శ్రీ నారాయణ విద్యాసంస్థలు

**జడ్పీ సీఈవో ఓబులమ్మ గారికి వినతి** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే అక్రమ అడ్మిషన్లు చేపడుతూ సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారని తక్షణమే స్కూలు గుర్తింపు రద్దు చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు

**కడప కలెక్టరేట్ లో జడ్పీ సీఈవో ఓబులమ్మ గారికి వినతి పత్రం ఇస్తున్న %నాళీ% నాయకులు** ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కమలాపురం మండలం పెద్ద చెప్పాలి రోడ్డు నందు కొండాయపల్లెలో మండల ప్రాథమిక పాఠశాల ఎదురుగా కనీసం 30 అడుగుల దూరంగా కూడా లేని ప్రాంతంలో శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు విద్యాశాఖ అధికారులు ఎలా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి, యాజమాన్యంతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై ఆర్థిక లాభాదేవుల కారణంగానే పర్మిషన్ ఇచ్చారని కమలాపురంలో ఒక చర్చ జరుగుతుందని గుర్తు చేశారు సాధారణ ఫీజులు, కేరళ టీచర్స్, కార్పొరేట్ స్థాయి విద్య ఇలా అనేక ప్రలోబలకు గురి చేస్తున్నారు ఇక్కడ పాఠశాల ఏర్పాటు కావడం కారణంగా కొండాయపల్లె, దేవరాజు పల్లి, ఈడిగపల్లి, జంగంపల్లె, కొండాయపల్లె ( ఎస్ సి ) , జీవంపేట, పెద్దచెప్పలి నందు నాలుగు పాఠశాలలు, పూర్తిగా కనుమరుగై పోతున్నాయి ఎల్లారెడ్డి పల్లి ( ఎస్ సి), ఎల్లారెడ్డి పల్లి, అప్పారావు పల్లి, జీవంపేట ( ఉర్దూ), ఎల్లారెడ్డి పల్లి ( ఎస్ సి) పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయాలకు గండి కొట్టడమే కాకుండా ప్రభుత్వమే విద్యా సంస్థలకు అడ్మిషన్లు పూర్తిగా తగ్గిపోయే ప్రమాదము ఉందన్నారు ఒక్క పక్క ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని ప్రణాళికలు వేస్తుంటే ప్రభుత్వానికి కమలాపురం ఎంఈఓ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉందన్నారు తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు

**స్పందించిన జడ్పీ సీఈవో ఓబులమ్మ గారు వినతి పత్రాన్ని డీఈవోకి పంపారు** ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు శివ నాయకులు నాగ, వంశీ, సన్నీ,రాము,రవి తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలి...

**జూపాడుబంగ్లా మే 5 పల్లె వెలుగు.** వేసవిలో జర్నలిస్ట్ లు భద్రత పాటించాలని తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష? సూచించారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. ఆనంద్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు టోపీలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష? హాజరై టోపీలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష? మాట్లాడుతూ జర్నలిస్టులు వార్తల సేకరణ కోసం అనేక ప్రాంతాలకు ఎండలో ప్రయాణం సాగించాల్సి ఉందన్నారు. దీంతో జర్నలిస్ట్ లు వడదెబ్బకు గురై ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున జర్నలిస్ట్ లు వేసవిలో తగు జాగ్రత్తలు పాటిస్తూ,రక్షణ పొందాలని పేర్కొన్నారు. ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. ఆనంద్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ల ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకుని, ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో జర్నలిస్ట్ లకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు జి.గోవర్ధన్, నాగభూషణం, చంద్రశేఖర్, మాట్లాడుతూ వేసవిలో జర్నలిస్ట్ ల సంరక్షణ కోసం ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.ఆనంద్ టోపీలు పంపిణీ చేయడం అభినందనీయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం. అంబమ్మ, హౌసింగ్ ఏఈ వి. జ్యోతి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్రబాబు, జర్నలిస్టులు రామక ృష?, నజీర్, నాగేశ్వరరావు, సురేంద్ర, ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. ఆనంద్ పాల్గొన్నారు.



# నిడదవోలులో పేద ముస్లిం వలి భాష ను కిరాతకంగా హత్య చేసిన అనిల్ కుమార్ ను కఠినంగా శిక్షించాలి.

## ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం.డి. యూసుఫ్.

**నంద్యాల ప్రతినిధి::మే05 పల్లె వెలుగు.** నిడదవోలు లో పేద ముస్లిం అయిన వలి భాషను కిరాతకంగా హత్య చేసిన అనిల్ కుమార్ ను కఠినంగా శిక్షించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎస్. ఎండీ. యూనుస్ ఒక పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.గతంలో వలి భాషా కుమార్తెను అనిల్ కుమార్ లైంగిక వేధింపులకు గురి చేశాడని అప్పుడు వలి భాష కేసు వేస్తే ఫోక్సో కేసు కింద నమోదు చేశారని అతని చేయడం జరిగిందని బెయిల్ పై బయటికి రావటం జరిగిందనీ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎస్. ఎండీ. యూనుస్ తెలిపారు.న్యాయస్థానంలో విచారణ జరుగుతుందని అయితే కేసు ఉపసంహరించుకోమని అనిల్ కుమార్ వలిబాష ను బెదిరింపులకు గురి చేస్తున్నాడని దీనిని పెద్ద మనుషుల ద ృష్టికి వలిభాషా తీసుకెళ్లారని రాజికి రావటం లేదని కక్ష పెంచుకున్న అనిల్ కుమార్ నిన్న ఉదయం వలిబాష ను కిరాతకంగా హత్య చేశారని ఎస్. ఎండీ. యూనుస్ తెలిపారు. వలి భాష పేద కుటుంబానికి చెందిన వ్యక్తి అని వంట మనిషిగా పనిచేస్తున్నాడని అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారని వలిబాషా మరణంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయినది ఆ ని ఎస్. ఎండీ. యూనుస్ అన్నారు. అనిల్ కుమార్ ను కఠినంగా శిక్షించడమే కాకుండా ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వెంటనే ఆ కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని. ఎస్. ఎండీ. యూనుస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత స్పందించాలని అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మైనార్టీలపై దాడులు ఆగటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడికి కఠిన శిక్ష పడేవిధంగా పోలీసులు వ్యవహరించాలని ఆయన కోరారు. ఇటువంటి వ్యక్తులకు సరి అయిన శిక్షలు పడితే మరొకరు ఇటువంటి నేరం చేయటానికి భయపడతారని ఎస్. ఎండీ. యూనుస్ తెలిపారు.



# రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం: చీఫ్ బ్యూరో మే 5, పల్లె వెలుగు.** అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని, రేపు సాయంత్రం లోపుగా పరిహారం అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సోమవారం సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కానారేన్స్ ద్వారా హాజరయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు రేపు సాయంత్రంలోగా పరిహారం అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంటనష్టాన్ని వెంటనే అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా పిడుగుపాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశువులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 2,224 హెక్టార్లలో వరిపంట నష్టం అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. 138 హెక్టార్లలలో ఉద్యాన పంటలకు నష్టం. అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృషా?, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు. ధాన్యం కొనలేదనే మాట రాకూడదు రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు. అధికారులు మాణవీయ కోణంతో పనిచేయాలి విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందరరేగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలీకాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో అకాల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరిస్తూ ఎక్కువగా వరి పంట 2,791 ఎకరాలలో నేలకు ఒరిగిందన్నారు. అలాగే తొమ్మిది ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేవని, రంగు మారిన, తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని మిల్లర్లకు సూచించినట్లు తెలిపారు. అకాల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను చక్కదిద్దేందుకు, రానున్న రెండు రోజులు వర్ష సూచన మేరకు అప్రమత్తతపై అధికారులను సన్నద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. వీడియో కానారేన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ్ బాబు, తదితరులు పాల్గొన్నారు. .

# ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణరంగాల్లో అవకాశాల కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ తో ఒప్పందం

**రాష్ట్రంలోని 20 కేంద్రాల్లో అత్యాధునిక పరికరాలతో కూడిన శిక్షణా కేంద్రాల ఏర్పాటు**
**రూ.15 కోట్ల అంచనా తో మంగళగిరి లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కు అంగీకారం**
**అనంతపురం లో రీసెర్చ్ సెంటం ఏర్పాటు చేస్తామన్న ష్నైడర్ ఎలక్ట్రిక్**
**అల్లూరి సీతారామరాజు జిల్లా లో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు**
**మంత్రి నారా లోకేష్ సమక్షంలో ష్నైడర్ తో ఎపిఎస్ఎస్డీసి అవగాహన ఒప్పందం**





**అమరావతి చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు.** ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో వేగవంతంగా అభివ ృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా నైపుణ్య శిక్షణ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో ఎపి ప్రభుత్వం, ష్నైడర్ ఎలక్ట్రిక్ నడుమ ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివ ృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి ), ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బ ృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. ఒప్పందం ప్రకారం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మార్చి, 2027వరకు ప్రభుత్వ ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు,ఎన్ ఎ సి శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన ట్రైనింగ్ ల్యాబ్ లను ఏర్పాటుచేస్తారు. ఈ ల్యాబ్ లు అత్యాధునిక విద్యుత్, సౌరశక్తి వ్యవస్థలు, పారిశ్రామిక ఆటోమేషన్ పరికరాలను కలిగి ఉంటాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి ప్రమాణాలతో 9వేల మంది యువతకు శిక్షణ ఇస్తారు. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ. 5కోట్లు ఖర్చుచేస్తుంది. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్లేస్‌మెంట్ మద్దతు కూడా ఫౌండేషన్ అందిస్తుంది.

మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి మేరకు రూ. 15 కోట్ల అంచనా తో మంగళగిరి లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కు కంపెనీ అంగీకారం తెలిపింది. అనంతపురం లో ష్నైడర్ ఎలక్ట్రిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు, అల్లూరి సీతారామరాజు జిల్లా లో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలెట్ ప్రాజెక్టు నిర్వహించనున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మౌలిక సదుపాయాలను కల్పించి విద్యార్థులను శిక్షణ కార్యక్రమాలపై చైతన్యవంతం చేస్తుంది. శిక్షణ కార్యక్రమాల కోసం 4 న్యాక్ సెంటర్లు (అమరావతి, కుప్పం, డిజిటల్ కమ్యూనిటీ భవన్-%ూవీ% లంక, చిత్తూరు), 9 ప్రభుత్వ ఐటిఐలు (అరకు, రాజమండ్రి (బాలికలు), నర్సీపట్నం, నూజివీడు, ఒంగోలు (బాలుర), ఎ.ఎస్. పేట, కార్వేటినగరం (బాలికలు), కడప (మైనారిటీలు), (శ్రీశైలం), 7 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు (శ్రీకాకుళం, గుంటూరు, అనంతపురం, చంద్రగిరి, నంద్యాల, గన్నవరం, ఒంగోలు) ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ యువతలో నైపుణ్య అంతరాన్ని తగ్గించి గ్రీన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్ డీసీ మేనేజింగ్ డైరెక్టర్ %ഒ జజూ% జి.గణేష్ కుమార్, ఏపీఎస్ ఎస్ డీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. దినేష్ కుమార్, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంట్రీ హెడ్ %ഒ% మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ శర్మ, సీనియర్ జనరల్ మేనేజర్ రిచా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మేలో 9 నుండి 11వ తేదీ వరకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో బుగ్గోత్సవం

**తిరుమల చీఫ్ బ్యూరో మే 5 పల్లె వెలుగు.** తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో మే 9 నుండి 11వ తేదీ వరకు బుగ్గోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవంలో ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ మహాద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణీ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారిని వేంచేపు చేస్తారు. మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించనున్నారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఉభయనాంచారులతో కలసి స్వామివారి ఊంజలసేవ అనంతరం బుగ్గ వద్ద భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు శ్రీ మహలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించనున్నారు.

# ప్రమాదం లో మరణించిన జనసేన క్రియాశీల సభ్యుడికి 5 లక్షల ప్రమాద భీమా

**ఆళ్ళగడ్డ ప్రతినిధిమే5, పల్లె వెలుగు.** జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న దొర్నిపాడు గ్రామానికి చెందిన దుర్వేసుల నాగేంద్ర ప్రమాదం లో మరణించారు, జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా ఆర్థిక సహాయాన్ని నాగేంద్ర భార్య లక్ష్మీ కి 5 లక్షలు ఆమె అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేశారు. నాగేంద్ర భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు సోమవారం ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి ప్రమాదంలో మరణించినందుకు 5 లక్షల రూపాయల భీమా మా కుటుంబ సభ్యులకు అందించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు, ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఐ.టి కోఆర్డినేటర్ జంబులదిన్నె మామిళ్ల సుధాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, సజ్జల నాగేంద్ర, ఆవుల జగదీష్, చైతన్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# బుద్ధజయంతి సందర్భంగా యోగ విద్య ఫౌండేషన్ అద్వ్యర్యంలో మెగా మెడిటేషన్ ఆచార్య కమలరాజు



**అమరావతి, మే 5.( పల్లె వెలుగు. ):** వైశాఖ పౌర?మిని బుద్ధజయంతిగా కూడా వ్యవమరించడమనేది అందరికి తెలిసిన విషయమే.బుద్ధజయంతి సందరరేగా యోగ విద్య ఫౌండేషన్ అద్వ్యర్యంలో మెగా మెడిటేషన్ నిర్వహిస్తున్నట్లు యోగ విద్య ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశాఖ పౌర?మి రోజు బుద్ధునికి మహా ప్రీతికరమైన రోజు అని, ఆయన జననం మరియు బుద్ధుడిగా మారడం, నిర్యాణం చెందడం ఈ మూడు అంశాలు కూడా ఈ పౌర?మినాడే జరిగాయని,అందుకే ఆధ్యాత్మిక సాధకులకు మరియు ప్రతిఒక్కరికి బుద్ధ జయంతి ఎంతో శక్తినిస్తుందని , ఆయనను ఆరాధించే సకలజీవులకు వైశాఖ పౌర?మి రోజు పరమపవిత్రమైన రోజు అని తెలిపారు.అమరావతిలో కాలచక్ర ధ్యానబుద్ధ విగ్రహము ఎదురుగా ఉన్న ధ్యానబుద్ధ మందిరములో వైశాఖ పౌర?మి రోజు అనగా మే 12 న జరగబోవు ప్రాణశక్తి యోగ శిబిరంలో పాల్గొనదలిచినారు 9347887900 అనే చరవాణి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొవాలని తెలిపారు.

# కరీంనగర్‌లో భూ ప్రకంపనలు.. పరుగులు తీసిన ప్రజలు..



**కరీంనగర్ చీఫ్ బ్యూరో , మే 5 పల్లె వెలుగు.** కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్?లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే నిర్మల్ జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.

# మహిళలు స్వయం ఉపాధితో రాణించాలి... బీసీ ఇందిరా రెడ్డి



**బనగానపల్లె మే 5 పల్లె వెలుగు.** పేదింటి మహిళలు స్వయం ఉపాధితో రాణించాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రారెడ్డి పేర్కొన్నారు . సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కుట్టు శిక్షణ కేంద్రం పేద మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా నిలబడటానికి ఎంతో ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పేదింటి మహిళల స్వయం ఉపాధి కోసం ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడినదని , ఈ కార్యక్రమంలో100 రోజుల శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ కూడా అందజేయడం జరుగుతుందని , మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు అదే సమయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందే మహిళలు 100 రోజుల శిక్షణలో క్రమం తప్పకుండా ప్రతిరోజు పాల్గొంటే వ్యక్తిగతంగా తానే ఒక బహుమతి అందజేస్తానని ప్రకటించారు.

# కేసీ కెనాల్ వెంట విలువైన వ ృక్షాలు నరికివేత.



**శిరివెళ్ల :పల్లె వెలుగు.** సిరి వెళ్లమండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి కేసీ కెనాల్ ప్రధాన కాలువ కట్టపై మరియు ఇరువైపులా ఉన్నటువంటి బలమైన వ ృక్షాలను అడ్డదిడ్డంగా నరికి వేస్తున్నారు. కేసీ కెనాల్ కాలువను పర్యవేక్షించాల్సిన మండల స్థాయి అధికారి మరియు క్రింది స్థాయి సిబ్బంది కలప వ్యాపారులతో సిండికేట్ గా మారి రంపం కోత మిషన్ల వారికి విక్రయించారన్న ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. అసలే మండుతున్న ఎండలు నిలువ నీడ లేక పశుగ్రాసం కోసం వెళ్లిన మూగజీవాలు తల్లడిల్లుతుంటే నీడనిచ్చే చెట్లను నరికి కలప కోత డిపోలకు విక్రయించడం ఏమిటని శిరివెళ్ల మండలం జీనపల్లె కోటపాడు మరియు కామినేని పల్లె గ్రామ రైతుల పేర్కొన్నారు. కెసీ కెనాల్ పర్యవేక్షణ అధికారి ఏయిని వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాల నుండి వందల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి వ ృక్షాలను కాపాడుకుంటూ వచ్చిన అధికారులు రైతులు నేడు కేసి కెనాల్ కాలువ వెంట ఉన్న వ ృక్షాలను నరికి వేయడం చూస్తూ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోటపాడు కామినేని పల్లె గ్రామ వీఆర్వో వ ృక్షాలను నరికి వేసిన ప్రదేశాలకు వెళ్లి చూడగా అప్పటికే కొన్ని చెట్లు నరికి వేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతులు లేనిదే ఎవరే గాని చెట్లను నరికి వెదురు కోత మిషన్లకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

# ఆలయ భూములు కాపాడాలని వినతి



**సి బెలగల్ పల్లె వెలుగు.) మే 5** సి బెలగల్ మండలం బ్రాహ్మణ దొడ్డి మజార అయినటువంటి మారం దొడ్డి గ్రామం నందు పురాతనం నుండి ఆలయమునకు మాన్య భూములుకలవు. ఆంజనేయస్వామి దేవాలయానికి 24ఎకరాలు. శివాలయము నకు 24 ఎకరములు చెన్నకేశవ స్వామి దేవాలయానికి 28 ఎకరంలో ఉన్నట్లు గ్రామ ప్రజలకు తెలియజేశారు ఈ భూములకు సంబంధించి కొన్ని చోట్ల హద్దులు అన్యకాంతమునకు గురి అయినవని కావున రీ సర్వే నందు ఈ భూములకు హద్దులు ఏర్పాటు చేసి దేవాలయ భూములు కాపాడాలని గ్రామ పెద్దలు సర్పంచ్ కలసి తాసిల్దార్ కివినతి పత్రం అందజేశారు

# జాబ్ మేళా లో 152 మంది ఉద్యోగాలకు ఎంపిక




**ఆళ్లగడ్డ ప్రతినిధిమే5, పల్లె వెలుగు.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వ ృద్ధి సంస్థ ఆళ్ళగడ్డ నియోజకవర్గం పరిధిలోనీ నిరుద్యోగులకు సోమవారం ఆళ్లగడ్డ అనంత డిగ్రీ కళాశాల లో ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్యర్యంలో నిర్వహించిన జాబ్ మేళా లో 152 మందికి ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల కరస్పాండెంట్ అనంత రామ సుబ్బారెడ్డి, జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి వి.శ్రీకాంత్ రెడ్డి లు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 14 ప్రైవేటు కంపెనీల చెందిన ప్రతినిధులు హాజరైయారన్నారు. సుమారు 321 మంది నిరుద్యోగులు జాబ్ మేళా కు హాజరుకాగా వారిలో 152 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని వారు తెలిపారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు తాసిల్దార్ కు వినతి పత్రం



**బనగానపల్లె మే 5 పల్లె వెలుగు.** తమ సమస్యల పరిష్కారం కొరకు గత కొంతకాలంగా నిరసనలు తెలియజేసిన ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం తాహసీల్దార్ నారాయణరెడ్డి కి సమర్పించుకున్నారు. ఈ సందరరేగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు %=ఙ% ఉద్యోగులు సమస్యల కొరకు విడతలవారీగా నిరసనలు చేయడం జరిగినది. అందులో భాగముగా సోమవారము స్థానిక తాహసీల్దార్ కి మేము చేసిన నిరసనల డిమాండ్స్ ను వినతి పత్రముగా ఇచ్చి, సార్ ను మాసమస్యలు పరిస్కారముల కొరకు చొరవ చూపగలరని కోరడమైనది. ఈ కార్యక్రమం డిపో కార్యదర్శి శ్రీనివాసులు, ప్రసిడెంట్ జములయ్య ఆధ్వర్యములో జరగగా ఇందులో గఫర్, యల్లయ్య, ప్రహ్లాద, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆదివారమే స్వాతి వేడుకలు



**బనగానపల్లె మే 5 పల్లె వెలుగు.** బనగానపల్లె పట్టణ శివారులో ఉండే శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానం నందు 11. 5. 2025 తేదీ ఆదివారం నాడు స్వాతి వేడుకలు జరుగునని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మాణకర్త విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి బాలిశెట్టి పావన నరసింహమూర్తి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. స్వాతి వేడుక రోజున ఉదయమే తులసి దళాలతో అర్చనలు, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు మరియు పంచామ ృతాలతో అభిషేకాలు జరుగునని తెలియజేశారు. ఈ దేవస్థానము నందు మన అహోబిలంలో నందు యోగానంద దగ్గర నవ నరసింహ నవగ్రహాలు కాశి నాయన గారు ప్రతిష్ట చేశారు, అలాగనే మన దేవుడు స్థానంలో మనము ప్రతిష్ట చేసినాము. హైదరాబాద్ దగ్గర చిలుకూరు బాలాజీ లాగా ఇక్కడ కూడా దక్షిణలు హుండీలు ఉండవని ఆయన తెలియజేశారు కాబట్టి ఈ నవ నారసింహులు, నవగ్రహాలు కలిపి ఉండడం వల్ల అహోబిలం పోని వాళ్ళు ఇక్కడ తిరిగినచో మంచిదని ఆయన తెలియజేశారు.

# పిడుగు బారిన పడడం కన్నా.. వర్షంలో తడవడం మిన్న

**పిడుగుల బారిన పడకుండా ఉండేందుకు చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లో నిలబడరాదు.. పిడుగులు బారిన పడి అధిక మరణాలు సంభవిస్తున్నాయి వ్యవసాయ భూముల్లో పనిచేస్తున్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో : మే 5, పల్లె వెలుగు. పిడుగులు పడటం కారణంగా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, వర్షం సమయంలో చెట్ల కింద ఎవరు నిలిచి ఉండరాదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా పడుతున్న పిడుగుల వలన ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని వీటినుండి రక్షణ పొందేందుకు ఎట్టి పరిస్థితుల్లో చెట్ల కింద నిలబడరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ భూముల్లో పనిచేసేవారు ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తించుకోవాలని, చెట్ల కింద నిలబడడం కన్నా బహిరంగ ప్రదేశంలో ఉంటేనే పిడుగుల నుండి రక్షించుకోగలుగుతామని తెలిపారు. పిడుగులు పడుతున్న సమయంలో సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడకూడదని తెలిపారు. ఏ ఏ ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందో ముందస్తుగా వాతావరణ శాఖ ద్వారా సెల్ ఫోన్ సందేశాలను పంపడం జరుగుతుందని, సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి ప్రజలను అప్రమత్తం చేయాలని మండల అధికారులకు సూచించారు. దీనికి అనుగుణంగా పిడుగుల సమాచారాన్ని ప్రజలకు ముందస్తుగా తెలియజేసేందుకు సచివాలయాల సిబ్బందిని కూడా వినియోగించాలన్నారు.



# 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ల స్థాపన







**విజన్ ఉంటేనే అభివృద్ధి... ఓర్వకల్లు గుట్టపాడు ఎంఎస్ఎంఈ ప్రారంభోత్సవంలో పరిశ్రమల మంత్రి టీజీ భరత్..**

కర్నూలు, పల్లె వెలుగు.......రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు..సోమవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామం వద్ద 38.47 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు...ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం అనే గొప్ప ఆలోచన దేశంలో ఎవరికి రాలేదని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వచ్చిందని దాన్ని కార్యరూపంలో పెడుతున్నామని మంత్రి తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 గురించి ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు అందరు అపహాస్యం చేశారని, ఆ విజన్ ఇప్పుడు హైదరాబాద్ ను చాలా అభివృద్ధి చేసిందని కావున విజన్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు 60% మార్కులు వస్తేనే ఎక్కువ అనుకునేవాళ్లు ఇప్పుడు 99% మార్కులు వస్తున్నాయి కావున సరైన శిక్షణ, చదువు ఉంటేనే ఉద్యోగాలు వస్తాయన్నారు.కావున ఈ ప్రాంతంలోని యువత కు శిక్షణ కార్యక్రమాలు నేర్పించి స్థానికులకు ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఓర్వకల్లులో పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని దానికి ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ త్వరగా మంచి సంపాదన ఉంటుందని కావున పైలట్ కోర్సులు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పార్కుకు అవసరమైన దూపాడు– బేతంచెర్ల రైల్వే స్లైడింగ్ కి అనుమతులు వస్తున్నాయని తెలిపారు. అనంతపురం–కర్నూలు ఇండస్ట్రియల్ జోన్ చేస్తున్నామని తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ హబ్ కోసం ఏర్పాటు చేస్తున్న నీటి సౌకర్యం పనులు 90% పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని పరిశ్రమల స్థాపన కు 9 లక్షల కోట్ల రూపాయలు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు పరిశ్రమలు తీసుకుని వచ్చి 20 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాకుండా ఉండిన టిసిఎస్ ,ఆర్సిలర్ మిట్టల్ కంపెనీలు,14 వేల కోట్ల విలువైన సెమీ కండక్టర్ ప్రాజెక్ట్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ వల ఆంధ్రప్రదేశ్ కు ఇప్పుడు వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పరిశ్రమల ప్రోత్సాహంతో తెలంగాణలో పదివేల మహిళలతో ఇప్పుడు పనిచేస్తున్న ఆ కంపెనీ మన రాష్ట్రానికి కూడా వస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు... చిన్న తరహా పరిశ్రమల పార్కులు, స్టార్ట్ అప్ లు ఆ విధంగా ఎవరైతే ఎంఎస్ఎంఈ లుగా మారాలనుకుంటున్నారో వారందరికీ ఒక అవకాశం కల్పించేందుకు గాను 7 నియోజకవర్గాలలో భూమిని గుర్తించడం జరిగిందన్నారు.. ఈరోజు మొట్టమొదటిగా జిల్లాలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాలకు గాను పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎమ్ఎస్ ఎమ్ఈ పార్క్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు... ఈ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ 69 ప్లాట్స్ తో ప్రారంభించుకుంటు న్నామన్నారు.. రానున్న 5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.. ఓర్వకల్లు మండలం చాలా అభివృద్ధి చెందుతున్న మండలమని కలెక్టర్ తెలిపారు... ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో పైలట్ శిక్షణ కేంద్రాలను తీసుకొని వచ్చేందుకు మంత్రి వర్యులు కృషి చేస్తున్నారన్నారు... అదే విధంగా 15 ఎకరాలలో గవర్న మెంట్ ఆఫ్ ఇండియా నుండి 2 వేల కోట్ల రూపాయల తో ఇండస్ట్రియల్ నోడ్ ను అభివృద్ధి చేస్తున్నారన్నారు.. స్వయం సహాయక సంఘాలు జ్యూట్ బ్యాగ్స్, మ్యాట్స్ లాంటి తదితర వస్తువులు ఫారిన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు.. చిన్న స్థలం కేటాయించినట్లయితే ఇండస్ట్రియల్ షాప్ లాగా పెట్టుకుంటామని అక్కడున్న మహిళలు తనను కోరారన్నారు.. ఓర్వకల్లు స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులు దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరూ చిన్న స్థాయిలో పొదుపు చేసి మొదలు పెట్టారన్నారు.. ఇప్పుడు మిమ్మల్ని అందరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే అవకాశాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు.. ఒక ఐదు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కూడా డిపిఆర్ ను సిద్ధం చేశామన్నారు.. మొట్టమొదటి పార్క్ కేటాయింపు కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులకే కేటాయిస్తామన్నారు... స్వయం సహాయక సంఘాల సభ్యుల నుండి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు... పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తు న్నారన్నారు.. 2014 సంవత్సరంలో మన ప్రభుత్వం అధికా రంలో ఉన్న సమయంలో ఓర్వకల్లు మండలాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఇండస్ట్రియల్ హబ్ గా చేశారన్నారు.. అదే విధంగా ఎయిర్పోర్ట్, డి ఆర్ డి ఓ, జయరాజ్ ఇస్పత్ స్టీల్ ప్లాంట్, సోలార్ పార్క్ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకుని రావడం జరిగిందన్నారు... అదే విధంగా మరల ఇప్పుడు మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 300 ఎకరాలలో డ్రోన్ హబ్ ను కూడా కేటాయించడం జరిగిందన్నారు.. అంతే కాకుండా దేశంలో అతి తక్కువగా శాంక్షన్ అయ్యేటువంటి సెమీ కండక్టర్లను కూడా మన రాష్ట్రానికి కేటాయించడం అందులోనూ కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు మండలానికి కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు... ప్రతి ఒకరిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు లక్ష్యమన్నారు... కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూల్ ఆర్ డి ఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం అరుణ కుమారి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు...

# అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం







**-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**

నంద్యాల ప్రతినిధి. మే 05 .పల్లె వెలుగు. :నంద్యాల పట్టణంలోని కేసి కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనంలో అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష? చరణ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు చికిత్స కోసం రావడం జరుగుతుందని. రక్తం దొరకక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, గౌరవ జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి నేతృత్వంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేసి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమన్నారు.రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొక ప్రాణం కాపాడేందుకు తోడ్పాటు అందించాలన్నారు. జిల్లా విభజన తర్వాత నంద్యాలలో బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏదైనా అపాయకర పరిస్థితిలో రోగులకు బ్లడ్ కావాలంటే కర్నూలుకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా ఇక్కడి నుండే సరఫరా చేయవచ్చన్నారు. స్థానికంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ద్వారా నంద్యాల చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సకల సదుపాయాలతో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. గతంలో బనగానపల్లెలో బ్లడ్ బ్యాంక్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరితే రెడ్ క్రాస్ సంస్థ సానుకూలంగా స్పందించిందని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రక్తం అవసరం ఉన్న వారికి సరైన సమయంలో అందించడానికి ఇతర జిల్లాలోని రక్తనిల్వ కేంద్రాల మీద ఆధార పడకుండా మన జిల్లాలోనే రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో రెడ్ క్రాస్ సంస్థ వారి సహకారంతో రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి నియోజకవర్గంలో కూడా ఒక సబ్ యూనిట్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ అన్నారు. ప్రజలు అందరూ రక్త నిల్వ కేంద్రం యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా రెడ్ క్రాస్ సైన్యాన్ని ఒకటి తయారు చేసి యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ గా ఏర్పడి జిల్లాకు ఏ విపత్తు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా కూడా సమాయత్తం చేస్తున్నామన్నారు. అదే విధంగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జిల్లా మంత్రులకు కలెక్టర్ జిల్లా యంత్రాగం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, డిఇఓ జనార్దన్ రెడ్డి, హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ మల్లీశ్వరి, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, సెట్కూర్ సిఇఓ డాక్టర్ వేణుగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఖలందర్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావ్, జాయింట్ సెక్రటరీ మమతా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, నాగ శేషయ్య, మద్దిలేటి, నాగరాజు, చైతన్య, యాకూబ్, సురేంద్ర, రెడ్ క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఏపీసీసీ అధినేత శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి కలిసిన కడప జిల్లాలోని నియోజకవర్గ ఇన్చార్జులు.**

విజయవాడ పల్లె వెలుగు. ప్రతినిధి మే 5 విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవనం నందు కడప జిల్లాలోని అనేక సమస్యల పై సుదీరంగా చర్చించడమైనది, ఆ సమస్యలకు తగు సలహాలు సూచనలను అందించి దిశా నిర్దేశం చేసిన పీసీసీ చీఫ్ శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ఇరానీ బాషా, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ శివమోహన్ రెడ్డి, కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ అశోక్ కుమార్ రెడ్డి.



## జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో నెహ్రూ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

### అభినందించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె, మే 5 నందిపత్రిక బనగానపల్లె పట్టణంలోని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న షేక్ సుహాన జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టు తరపున పాల్గొని ప్రతిభను చాటింది. గత నెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో జరిగిన జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు మొదటి స్థానం సాధించి విజేతగా నిలిచింది. రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించి జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టును మొదటి స్థానంలో నిలిపిన షేక్ సుహానాను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోమవారం తన ఛాంబర్ లో ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర జట్టు తరపున ఆడి బనగానపల్లె నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇందుకు ప్రోత్సహించిన నెహ్రూ హైస్కూల్ యాజమాన్యానికి, వ్యాయామ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. క్రీడల అభివృద్ధికి తన సంపూర? సహకారం అందిస్తానని మంత్రి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ప్రతిభ చూపడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడూరు హరినాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కోడూరు కమల్ తేజా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవితేజా రెడ్డి, వ్యాయామోపాధ్యాయులు విద్యార్థిని షేక్ సుహానాను అభినందించారు.

## బనగానపల్లెలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తాం

### -రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



నంద్యాల ప్రతినిధి. మే 05 . పల్లె వెలుగు. ):బనగానపల్లె పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ప్రతి ఒక్కరికి 2 సెంట్ల ఇళ్ల పట్టాలు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిరుపేదల ఇళ్ల పట్టాల అంశంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష? చరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డోన్ ఆర్డీవో నరసింహులు నంద్యాల ఆర్డీవో విశ్వనాధ్, బనగానపల్లె మండల తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లి పట్టణంలో దాదాపు 3500 నుంచి 4 వేల మంది నిరుపేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పేదలకు పట్టాలు ఇచ్చేందుకు వీలుగా ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల పరిశీలనలో భాగంగా బనగానపల్లె పట్టణం భానుముక్కల గ్రామంలో పరిధిలో ప్రభుత్వ భూమిని గుర్తించాలని మంత్రి ఆదేశించారు అయితే 3500 నుంచి 4 వేల మందికి 2 సెంట్లు చొప్పున ప్రభుత్వ స్థలం ఇవ్వడానికి దాదాపు 116 నుంచి 140 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం అవుతోందని అధికారులు తెలిపారు. అలాగే బనగానపల్లెలో ఆటోనగర్ ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బనగానపల్లెలో కార్పెంటర్లకు శాశ్వత నివాసాలు ఏర్పాటుకు కార్పెంటర్ కాలనీ ఏర్పాటుపై కూడ సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## నలుగురు అంతరాష్ట్ర దొంగలు ముఠా అరెస్టు 20 లక్షల విలువచేసే సొత్తు స్వాధీనం: డీఎస్పీపి భావన



ప్రొద్దుటూరు చీఫ్ బ్యూరో మే 4 పల్లె వెలుగు. ప్రొద్దుటూరు నరాల బాలి రెడ్డి కాలనీ లో దొంగతనానికి పాల్పడిన కరా?టక రాష్ట్రానికి చెందిన నలుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్ వారి వద్ద నుండి రూ. సుమారు 20 లక్షల విలువ చేయు 23.4 తులాల చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు పొద్దుటూరు డిఎస్పి పి.భావన తెలిపారు. కడప జిల్లా ఎస్పీ ఇజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పొద్దుటూరు పట్టణంలోని బాలిరెడ్డి కాలనీలో జరిగిన చోరీ కేసును ఛేదించినట్లు సోమవారం మీడియా సమావేశంలో డిఎస్పి పి భావన తెలిపారు. అంతరాష్ట్రం కరా?టక చెందిన కాజా రఫిక్ సయ్యద్ అస్లాం సయ్యద్ అక్బర్ ఆర్మన్ ఇరానీ మహబూబ్ ఇబ్రహీం ముల్లా ఈ నలుగురు ముద్దాయిలు కరా?టక బెల్గాం చెందిన సయ్యద్ అక్బర్ స్నేహితులు కాగా నేరాలకు పాల్పడుతూ కరా?టకకు చెందిన మరో వ్యక్తితో కలిసి ఆర్మాన్,ఇఫ్రాన్ షేక్ మహబూబ్ ఇద్దరు సహచర్ల నియమించుకొని నేరాలకు పాల్పడ్డారు పొద్దుటూరు పట్టణంలోని నరాల బాల్రెడ్డి కాలనీలో చోరీకి పాల్పడ్డారు విన లక్ష్యం తాళం వేసి ఉన్న ఇల్లే లక్ష్యంగా చేసుకొని చోరీలు చేస్తున్నారని అరెస్టు అయిన వారిలో ఒకరిపై 13 కేసులు మిగిలిన ముగ్గురిలో ఒక్కొక్కరి ఐదు పైగా చోరీ కేసులు ఉన్నాయన్నారు సోమవారం ఉదయం పొద్దుటూరు పట్టణంలోని తిమ్మయ్య కాలనీలోని అనుమానస్పదంగా ఉన్న నలుగురు దొంగలను గుర్తించి అరెస్టు చేసి వారి వద్దనున్న 23.4 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ పి భావన తెలిపారు నీ ముఠా కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కేసును చేదించడం అయినదని ముద్దాయిల వాడిన కారు సెలోనీ కరుడుగట్టిన నలుగురు దొంగలను అరెస్టు చేసినట్లు చోరీ కేసు రికవరీలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన ప్రొద్దుటూరు త్రీటౌన్ సీఐ గోవిందరెడ్డి ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్సై ధనుంజయుడు రూరల్ ఎస్సై బి అరుణ్ రెడ్డి ఏఎస్ఐ సుబ్బన్న హెడ్ కానిస్టేబుల్ భద్రారెడ్డి దస్తగిరి సుబ్రహ్మణ్యం రమణారెడ్డి చాంద్బాషా ధనుంజయ దినకర్ మరియు హెూంగార్డ్స్ జి జనార్ధన్ రెడ్డి లను రివార్డుల కొరకు సిఫారసు చేసినట్లు డీఎస్పీ భావన తెలిపారు దొంగతనాలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన నిఘా ఉంటుందన్నారు ఎవరైనా ఊర్లకు వెళ్లేవారు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్లో సమాచార ఇచ్చి వెళ్లవలసిందిగా డీఎస్పీ పి భావన తెలిపారు

## మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా పల్లకిసేవ

మహానంది మే 05 పల్లె వెలుగు. – మహానంది పుణ్యక్షేత్రంలో సోమవారం రాత్రి వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను వేదపండితులు,అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఆశీనులు గావించారు.అనంతరం ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఇళ్లూరి కొత్తపేట, రాళ్ల కొత్తూరులో ఓవర్ హెడ్ ట్యాంక్ లను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**జల్ జీవన్ మిషన్ నిధుల కింద రాళ్ల కొత్తూరులో రూ. 31.50 లక్షలు, ఇల్లూరు కొత్తపేటలో రూ. 35.60 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం.**

**అవుకు రిజర్వాయర్ నుంచి రూ. 500 కోట్లతో బనగానపల్లెకు పైప్ లైన్ నిర్మాణం చేపడతామన్న మంత్రి.**

**బనగానపల్లె మే 5 పల్లె వెలుగు.** రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. నేడు బనగానపల్లె మండలంలో ఇళ్లూరు కొత్త పేట, రాళ్ల కొత్తూరు గ్రామాల్లో నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను స్థానిక ప్రజలతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.

**ఇల్లూరు కొత్తపేటలో రూ. 35.60 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం** ఇల్లూరు కొత్తపేట గ్రామంలో ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జల్ జీవన్ మిషన్ (%జీజీవీ% ) కింద రూ. 35.60 లక్షల నిధులతో, 60 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించడం జరిగింది. స్థానిక బండారు వీధి, మాతమ్మ గుడి వీధికి సంబంధించిన కొంతమంది మహిళలు తమ ప్రాంతంలో ఉన్న వాటర్ పైపులు పగిలిపోయి ఉన్నాయని, గడిచిన 5 సంవత్సరాలుగా నీళ్లు సక్రమంగా రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని మంత్రి ద ృష్టికి తెలియజేశారు.. ఈ సమస్యను త్వరిత గతిన పరిష్కరించి త్రాగునీరుకి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.. వారం లోపు నీటి సమస్యను పరిష్కరిస్తానని మహిళలకు మంత్రి హామీ ఇచ్చారు. రాళ్లకొత్తూరులో రూ. 31.50 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం రాళ్ళ కొత్తూరు గ్రామ పరిధిలో రూ 31.50 లక్షల నిధులతో, 40 వేల లీటర్ల కెపాసిటీతో ఓవర్ హెడ్ ట్యాంకును నిర్మించారు.. ఈ సందరరేగా రాళ్ల కొత్తూరు తాండా ప్రజలు సైతం తమకు త్రాగు నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని మంత్రి ద ృష్టి తీసుకురాగా, త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరించి, తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.. ప్రజల పడుతున్న తాగునీటి వంటి క్షేత్రస్థాయి సమస్యలపై అధికారులు వేగంగా స్పందించి, సమన్వయం చేసుకొని బాధ్యతాయుతంగా పనిచేయాలని మంత్రి అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఎక్కడ ఏ త్రాగునీటి సమస్య వచ్చినా, సత్వరమే వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.. ఎక్కడైనా నిధుల సమస్య ఉన్నచో తన ద ృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని అధికారులకు మంత్రి తెలియజేశారు.. రాళ్ల కొత్తూరు తాండా ప్రజలు తమకు కమ్యూనిటీ హాల్ కావాలంటూ మంత్రి ద ృష్టికి తీసుకురాగా.. సానుకూలంగా స్పందించిన మంత్రి.. ఐటీడీఏ కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. నేడు ఇల్లూరు కొత్తపేట, రాళ్లకొత్తూరు గ్రామాల్లో దాదాపు రూ. 75 లక్షలతో రెండు ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను ప్రారంభించామన్నారు.. గత ప్రభుత్వంలో అర్ధాంతరంగా



నిలిచిపోయిన వాటర్ ట్యాంకులను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేయడం జరిగిందన్నారు. నాడు తాగునీటి కోసం వేసిన పైపు లైన్లు సక్రమంగా లేకపోవడంతో, వాటన్నింటిని నేడు మా ప్రభుత్వంలో సరిదిద్దుతున్నామన్నారు.. ఎక్కడా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలు పరిష్కరించుకోవాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామన్నారు.. వేసవి కారణంగా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో, అక్కడ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు.. వచ్చే సీజన్ కు తాగు నీటి సమస్య లేకుండా జల్ జీవన్ మిషన్ కింద ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టి, మంచి నీటి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.. అదే సమయంలో అవుకు రిజర్వాయర్ నుంచి రూ. 500 కోట్లతో బనగానపల్లెకు పైప్ లైన్ లు కూడా వేయనున్నట్లు ఈ సందరరేగా మంత్రి తెలియజేశారు.సూపర్ సిక్స్ లో ఇచ్చిన ప్రతీ హామీని మా ప్రభుత్వం నెరవేర్చితీరుతుందనన్నారు.. ప్రతి ఇంటికి స్వఛమైన, సురక్షితమైన తాగునీటితో పాటు, జల్ జీవవన్ మిషన్ క్రింద ఇంటింటికి కులాయి కనెక్షన్ ఇచ్చి త్రాగునీరు సమస్య లేకుండా చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు.

## సిద్దేశ్వరం అలుగుకై మే నెల 31న చలో సంగమేశ్వరం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కడప పల్లె వెలుగు. మే 5** కడప కలెక్టరేట్ కార్యాలయం నందు కరపత్రల ఆవిష్కరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పిలుపు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మే నెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.... ఏపీ అంటే అమరావతి పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని, కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగునీరు సాగునీటికే పరిమితం



చేయాలని క ృషా?నది యాజమాన్య కర్నూల్ లో ఏర్పాటు చేయాలని , యువత భవిష్యత్తుకు విద్యాలయాలు పరిశ్రమలు అమరావతి ఫ్రీడంతో సీమ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, హంద్రీనీవా తెలుగు గంగా గాలేరు నగరి వెలుగొండ ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తికి చర్యలు చేపట్టాలని, 1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేపట్టాలని , ఉంద్రేవుల తుంగభద్రా జవు సమాంతర కాలువ వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రాయలసీమలోని ప్రధాన కార్యాలను తరలింపును తక్షణమే నిలబదల చేయాలని, శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు లంజపుల్ మరమ్మతులు తో పాటు కూడిక నివారణ శ్రీశైలం రిజర్వాయర్ జీవితకాలం పెంచడానికి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం కై మే నెల 31న సంగమేశ్వరం దగ్గర జరగబోయే భారీ బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు మేధావులు ,రైతులు ,కార్మికులు తోపాటు సాధారణ ప్రజానీకం పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునివ్వడం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసభల్లో కేవలం మాటలకే పరిమితం అవుతూ సమయాన్ని వ ృధా చేస్తున్నారని ఇప్పటికే కరువు సీమ గా ఉన్న రాయలసీమలో రైతాంగం కొట్టుమిట్టాడుతుందని రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు తో పాటు, ఉమ్మడి కడప జిల్లా రైతు సంఘాల సమన్వయ సమాఖ్య అధ్యక్షులు చాగం రెడ్డి వీరనారాయణరెడ్డి, రైతులు రామారెడ్డి ,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన



**పాములపాడు మే 5 పల్లె వెలుగు.** :-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పి- ఆర్. రామంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సి.ఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, మరియు పాములపాడు ఎస్సై- కె.సురేష్ బాబు ల ఆధ్వర్యంలో పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో గ్రామసభ నిర్వహించడమైనది. ఈ సందరరేగా ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజి నాయక్, రూలర్ సిఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కె.సురేష్ బాబు లు గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ రోడ్డు భద్రతపై పంచసూత్రాలు అయిన హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం త్రాగి వాహనము నడపరాదని,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని,ఓవర్ లోడ్ ఆటోలలో ప్రయాణం చేయరాదని, తెలియజేయడం జరిగింది. మీరు నడుపు వాహనములకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, నడిపే వ్యక్తికి ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ లోన్స్, ఆప్స్, ఓటిపి ల గురించి, ఆన్లైన్ ట్రాన్సక్షన్స్, ఆన్లైన్ లో ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామని చెబితే నమ్మవద్దని, అలాగే తెలిసినవారు ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తామంటే నమ్మవద్దని, స్వయంక ృషిని నమ్ముకోవాలని తెలియజేయడం జరిగింది. మహిళలపై జరిగే నేరాలు గురించి, బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు జరుగుతున్నాయి కాబట్టి విలువైన ఆభరణములు, వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండవలెనని, ఒంటరిగా వెళ్లకూడదని హెచ్చరిక చేశారు. రైతులు పంట పొలాలకు మందులు కొట్టేటప్పుడు తప్పనిసరిగా నోటికి గుడ్డ కట్టుకోవాలని లేదా మాస్క్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేనట్లయితే ఆ మందు పిచికారి చేసేటప్పుడు గాలిపీల్చి అస్వస్థకు గురవుతారన్నారు. ఇటీవల కాలంలో కొన్ని కుటుంబ కలహాలతో, అప్పులు అని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రతి సమస్యకు ఒక పరిష్కారం తప్పక ఉంటుందని కనుక ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోకూడదని అన్నారు. మీరు చేసుకున్న అప్పులకు, గొడవలకు పూర్తి కుటుంబాన్ని ఆత్మహత్యలకు ఉసిగొల్పకూడదని, బలవంతంగా ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రేరేపించడం మహాపాపం అన్నారు. మీకు



ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి, సమస్యను పరిష్కరించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇటీవల కాలంలో పిల్లలు సెల్ ఫోన్ వినియోగం ఎక్కువైందని, తల్లిదండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్లు ఇవ్వకుండా చూడాలన్నారు. ఎండాకాలం సెలవులు కావున పిల్లలు ఈతకు ఏసి కెనాల్, తెలుగు గంగ, వాగులు, వంకలు మరియు బావుల వద్దకు వెళుతున్నారని, ఇది ప్రమాదకరమన్నారు. కనుక పిల్లలు ఎక్కడకు వెళుతున్నారనేది పెద్దలు(తల్లిదండ్రులు) గమనించాలన్నారు. మీరు ఎక్కడికి వెళ్లాలన్న మాకు చెప్పి వెళ్లాలని తల్లిదండ్రులకు పిల్లలకు చెప్పాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**ప్రజావాణి ఫిర్యాదులు- 45 .**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ .**

**ములుగు జిల్లా బ్యూరో : మే 5 ( పల్లె వెలుగు.)** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 16, గ ృహ నిర్మాణ శాఖకు 14, పెన్షన్ 02, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 12 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి శాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం.





**బేతంచెర్ల మే 5 ( పల్లె వెలుగు.).** బేతంచెర్ల పట్టణంలోని అమ్మవారిశాలలో ఈ సంవత్సరం 10 వతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అమ్మవారిశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎంపీడీవో ఫజల్ రహమాన్ ఎంఈఓ గట్టు సోమశేఖర్ పదవ తరగతిలో మెరిట్ సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మండల ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల విలువగల ట్రాలీ సూట్ కేసులను సూర్య బల్లాని గారి ఆర్థిక సహాయ సహకారంతో ఘనంగా సన్మానించడం అయినది. ఈ కార్యక్రమానికి పట్టణ మరియు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా గోపాల్ కందగడ్డల జనార్ధన్ వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల సుధీర్ మారం విషు? మోహన్ రమణ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఎంపీడీవో ఫజల్ రహమాన్,ఎంఈఓ గట్టు సోమశేఖర్ పదవ తరగతిలో మెరిట్ సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మండల ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల విలువగల ట్రాలీ సూట్ కేసులను సూర్య బల్లాని ఆర్థిక సహాయ సహకారంతో ఘనంగా సన్మానించడం అయినది.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐసిడిఎస్ పిడి ఉమాదేవి



**రాయచోటి, పల్లె వెలుగు. ప్రతినిధి మే 5** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని సోమవారం స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఐసిడిఎస్ పిడి ఉమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందరరేగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రక్తహీనత లోపం ఉన్న గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక ద ృష్టి పెట్టి వారికి సరైన పోషకాహారం అందించి రక్తహీనత నివారణకు క ృషి చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు, క్రమం తప్పకుండా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. చిన్నపిల్లలలో బరువు తక్కువ ఉండడం, ఎదుగుదల లోపం వంటి సమస్యలకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం



**రుద్రవరం ప్రతినిధి మే 05 పల్లె వెలుగు.:** రుద్రవరం మండలంలోని తువ్వ పల్లి గ్రామ సమీపంలో ఉన్న రంగాపురం బావి సమీపంలో రెడ్డిపల్లె గ్రామానికి చెందిన గడ్డం చిన్న క ృష?య్య అనే రైతు ట్రాక్టర్ తో పశుగ్రాసం తీసుకుని వస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు వ్యాపించడంతో ట్రాక్టర్ లో ఉన్న పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ చాకచక్యంగా ట్రాక్టర్ లిఫ్ట్ సహాయంతో పశుగ్రాసాన్ని కిందకు పడవేయడంతో ట్రాక్టరు అగ్నిప్రమాదంలో కాలకుండా ప్రమాదం నుంచి బయటపడింది. ఈ ప్రమాదంలో రైతుకు 50 వేల రూపాయలు విలువ చేసే పశుగ్రాసము పూర్తిగా దగ్ధమైంది.



## బిఆర్ఎస్ మండల యువ నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఆర్థిక సహాయం...



**వెల్దండ,మే, 06 పల్లె వెలుగు.**పోతేపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో ఎనుముల లింగమ్మ మ ృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెల్దండ యువజన %దీ=ా% మండల నాయకుడు తగుళ్ల కొండల్ యాదవ్ ఉదయం మ ృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం కుటుంబ సభ్యులకు రూ.3000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశరు,మల్లమ్మ మ ృతి ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో యువ నాయకులు చిన్న జంగయ్య, మార్కండేయుడు, చిన్న సైదయ్య, శ్రీను, బాలు, శివ, శ్రీకాంత్, అంజి, గోపాల్ తదితరులు పాల్గోన్నారు...

## ములుగు జిల్లాలో పర్యటించిన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి

**మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి.**



**ములుగు జిల్లా బ్యూరో : మే 5 ( పల్లె వెలుగు.** ములుగు జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన్ చారిని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ %డ%మాజీ జడ్పి చైర్మన్ చైర్మన్ బడే నాగజ్యోతి మర్యాదపూర్వకంగా కలిసారు.ములుగు జిల్లాతో పాటు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి మాజీ స్పీకర్ తో బడే నాగజ్యోతి చర్చించారు.ప్రజల పక్షాన నిరంతరం పోరాడే నాగజ్యోతిని మాజీ స్పీకర్,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ సిరికొండ మధుసూదన చారి అభినందించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, ములుగు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పార్టీ సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి గండి కుమార్, గొర్రె సమ్మయ్య దూడబోయిన శ్రీనివాస్, దూడబోయిన మహేందర్, జిల్లాసోషల్ మీడియా నాజర్ ఖాన్, సురేష్ రెడ్డి, రాజు, పాడియా చంటి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అందమైన భామలు లేత మెరుపు తీగలు...!
# హైదరాబాద్ చేరుకున్న ప్రపంచ అందగత్తెలు

**అంతర్జాతీయ యవనికపై తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా మిస్ వరల్డ్ పోటీలు**
**హైదరాబాద్ లో మే 7 నుంచి 31 వరకు వేడుకగా పోటీలు**
**"ప్రపంచం కళ్లన్నీ తెలంగాణవైపే!" అనే స్లోగన్ తో ఈ ఈవెంట్ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలవనుంది.**

ములుగు జిల్లా బ్యూరో : మే 5 పల్లె వెలుగు. ) తెలంగాణ రాష్ట్ర చరిత్రలో పర్యాటక ప్రాంతాలను సందర్శించడానికి వచ్చిన ప్రపంచ సుందరీమణులు సుమారు 120 దేశాల నుండి కంటెస్టెంట్ లు ఈ మేగా ఈవెంట్ లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, చరిత్ర, పర్యాటక ఆకర్షణలు, మెడికల్, సేఫ్టీ టూరిజం, తెలంగాణ గ్రోత్ స్టోరీ , ఇతర ప్రత్యేకతలు ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక థీమ్స్ , టూరిస్ట్ సర్క్యూట్లు రూపొందించారు.

**మిస్ వరల్డ్ 2025 బి కార్యక్రమం ప్రయాణ ప్రణాళికలు, వేదిక** 12.05.2025:బుద్ధిష్ట ఆధ్యాత్మిక పర్యటన

ఈ వేడుకలలో భాగంగా నాగార్జునసాగర్ లో ఉన్న బుద్ధవనం ప్రాజెక్టును, బుద్ధిష్ట్ థీమ్ పార్కును ప్రపంచానికి తెలియజేసేలా బుద్ధిష్ట ఆధ్యాత్మిక పర్యటన చేపడతారు. మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే యువతులు బుద్ధవనం ప్రాజెక్టును మే 12న సందర్శిస్తారు.

**12.05.2025:హైదరాబాద్ హెరిటేజ్ వాక్**

హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వం గొప్పదనం ప్రపంచానికి తెలియజేసేలా చార్మినార్ , లాడ్ బజార్ లలో "హెరిటేజ్ వాక్ " నిర్వహిస్తారు.

**13.05.2025: చౌమల్ల ప్యాలెస్ సందర్శన**

హైదరాబాద్ కే తలమానికంగా నిలుస్తున్న ప్యాలెస్ను సందర్శిస్తారు. అక్కడ లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ ను తిలకిస్తారు.

**14.05.2025: వరంగల్ హెరిటేజ్ సందర్శన**

గ్రూప్ 1 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్ లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్ట్ ను సందర్శిస్తారు.

**14.05.2025: రామప్ప ఆలయ సందర్శన**

గ్రూప్ 2 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు చేసిన పేరిణి న ృత్యం ను తిలకిస్తారు. 15.05.2025: యాదగిరి గుట్ట ఆలయ సందర్శన గ్రూప్ 1 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు ఆధ్యాత్మిక టూరిజం లో భాగంగా యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. 15.05.2025: హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ గ్రూప్ 2 లోని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు హ్యాండ్లూమ్ ఎక్స్పీరియన్సల్ టూర్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16.05.2025: మెడికల్ టూరిజం పై పరిచయ లి వివిధ దేశాల నుండి రోగులను ఆకర్షించే ఉద్దేశ్యంతో మెడికల్ టూరిజం ను చేపడతారు. హైదరాబాద్ లోని %ూ×+% హాస్పిటల్ లో నిర్వహించే మెడికల్ టూరిజం ఈవెంట్ కు గ్రూప్ బి1 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు హాజరవుతారు. హైదరాబాద్ లోని ఆధునిక ఆస్పత్రుల ప్రత్యేకతలను కాంటెస్టెంట్ లకు వివరిస్తారు. 16.05.2025: పిల్లల మర్రి వ ృక్ష సందర్శన గ్రూప్ బి2 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి వ ృక్షాన్ని సందర్శిస్తారు. 16.05.2025: ఎక్స్పీరియం ఎకో పార్క్ సందర్శన గ్రూప్ బి2 మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సాయంత్రం హైదరాబాదు నగరానికే ప్రత్యేక ఆకర్షణగా ఉన్న ఎక్స్పీరియన్ ఎకో పార్కును సందర్శిస్తారు. 17.05.2025: మిస్ వరల్డ్ ఆటల తుది పోటీలు మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్ పోటీలలో పాల్గొంటారు. 17.05.2025: రామోజీ ఫిలిం సిటీ సందర్శన

ప్రపంచంలోనే పెద్ద ఫిలిం సిటీలలో ఒకటిగా గుర్తింపు పొందిన ప్రఖ్యాత రామోజీ ఫిలిం సిటీని మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు సందర్శిస్తారు.

**18.05.2025: సేఫ్టీ టూరిజం**

మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లు తెలంగాణ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం పౌరుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను , ప్రభుత్వం సేఫ్టీ టూరిజం ఇనిషియేటివ్స్ ను పరిశీలిస్తారు.

18.05.2025: సచివాలయ సందర్శన

మిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లకు అధికారులు తెలంగాణ రాష్ట్ర గ్రోత్ స్టోరీ, చరిత్రను తెలియజేస్తారు. ట్యాంక్ బండ్ పైన ప్రతి ఆదివారం ఏర్పాటు చేసే సండే బి ఫండే కార్నివాల్ ను సందర్శిస్తారు. 20.05.2025 %ు% 21.05.2025: కాంటినెంటల్ ఫినాలేమిస్ వరల్డ్ కాంటెస్టెంట్ లను కాంటినెంటల్ క్లస్టర్ ఆధారంగా స్ట్రీమ్ లైన్ చేసేందుకు రీజియన్ బి స్పెసిఫిక్ ఫాస్ట్ బి ట్రాక్ సెలెక్షన్స్ నిర్వహిస్తారు. 20.05.2025 లేదా 21.05.2025: ఐపీఎల్ మ్యాచ్ కు హాజరు ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ కు గ్రూప్బి1 కంటెస్టెంట్లు హాజరవుతారు. 21.05.2025: తెలంగాణ కళాకారుల చే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప గ్రూప్బి2 కంటెస్టెంట్లు






శిల్పారామం లో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్ హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. 22.05.2025: మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే మిస్ వరల్డ్ టాలెంట్ ఫినాలే లో కంటెస్టెంట్లు పాల్గొంటారు. 23.05.2025: %ఎ2ఎ% ఛాలెంజ్ ఫినాలే హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫినాలే లో కంటెస్టెంట్లు పాల్గొంటారు. 24.05.2025: మిస్ వరల్డ్ టాప్ మోడల్ , ఫ్యాషన్ ఫినాలే %ు% జ్యువెలరీ/ పెర్ల్ గది షో మిస్ వరల్డ్ టాప్ మోడల్, ఫ్యాషన్ ఫినాలే లో పాల్గొంటారు. 26.05.2025: బ్యూటీ విత్ ప్యాషన్బ్యూటీ విత్ ప్యాషన్ లో కాంటెస్టెంట్ లు పాల్గొంటారు 31.05.2025: మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే లోకాంటెస్టెంట్ లు పాల్గొంటారు.

## ఖేడ్ నియోజకవర్గంలో వలసలు నివారించాలి: సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం
### సమావేశం అధ్యక్షులు కామ్రేడ్ ఆనంద్




నారాయణఖేడ్ మే/5/ పల్లె వెలుగు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి వలసలు నివారించాలని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. సింగూరు జలాలు నారాయణఖేడ్ నియోజకవర్గానికి సాగుకు త్రాగుకు ఇవ్వాలని తెలిపారు. ఖేడ్ నియోజకవర్గాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో అభివ ృద్ధిలో వెనుకకు నెట్టేసిందని తెలిపారు. నారాయణఖేడ్ లో ఆగస్టు 3న సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో ప్రధాన ఎజెండాగా నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రెహమాన్ దత్తు రెడ్డి చిరంజీవి,అశోక్, పుప్పాల అశోక్, ఇసాక్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## పాలంపేట ఎస్సీ కాలనీకి మంచినీటి సదుపాయం కల్పించండి

**ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ సదుపాయం సత్వరమే ఏర్పాటు చేయాలి**
**ములుగు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన ఎన్ హెచ్ ఆర్ సి.**
**వెంకటాపూర్ మండల అధ్యక్షులు ఎనబోతుల రాజు**



ములుగు జిల్లా బ్యూరో : మే 5 (పల్లె వెలుగు. వెంకటాపూర్ ( రామప్ప): ఇంటింటికి నల్లానీళ్లు అని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం సదుపాయాన్ని పాలంపేట ఎస్సీ కాలనీలో దళితులకు అందించకపోవడం చాలా విచారకరమని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) వెంకటాపూర్ మండలం అధ్యక్షులు ఎనబోతుల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ఉన్నటువంటి పాలంపేట గ్రామంలో దళితులకు మరీ ఈ సదుపాయం కల్పించకపోవడం దళితుల పట్ల పాలకుల నిర్లక్ష్యమని ఆయన అన్నారు. యునెస్కో గుర్తింపు ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో అభివ ృద్ధికి క ృషి చేస్తున్న పాలంపేట గ్రామంలో దళిత వాడల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నాగార్జున, ప్రధాన కార్యదర్శి లతా సాగర్, కార్యదర్శి పులాల రమేష్, అధికార ప్రతినిధి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు రేషన్ కార్డు తప్పని సరి నిబంధన తొలగించాలి.






కేసముద్రం, మే 05పల్లె వెలుగు.): ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో పక్కా ఇండ్లు లేని నిరుపేదలు రేషన్ కార్డు లేని కారణముగా కేసముద్రం మండలంలో అనేక మంది నిజమైన లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద అనర్హులుగా మిగిలి పోతున్నారని బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని గతంలో రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ మంత్రి చెప్పినా, అధికారులకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు, జిఓ లు అందక పోవడంతో పక్కా గ ృహాలు లేని నిరుపేదలకు రేషన్ కార్డు తప్పనిసరి ఉండాలనే నిబంధన వలన అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని అందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో విధించిన అనేక కఠిన నిబంధనలను తొలగిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కేసముద్రం మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్వర్యంలో కేసముద్రం తహశీల్దార్, ఎంపిడిఓ లకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భముగా కేసముద్రం మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ గతంలో పాలించిన రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు రేషన్ కార్డ్ లు ఇవ్వడం విస్మరించి అధికారం కోల్పోతే, ఇప్పుడున్న ప్రభుత్వం గ్యారంటీల పేరుతో నిరుపేదలకు రేషన్ కార్డ్ లు మంజూరు చేస్తామని హామీ యిచ్చి, ఇప్పటివరకు నిరు పేదలకు రేషన్ కార్డ్ లు జారి చేయకపోవడంతో రాష్ట్ర పభుత్వం ఇచ్చిన హామీలలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో విధించిన నిబందనల ప్రకారం నిజమైన గూడు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో చాలా మంది నిరుపేదలు రేషన్ కార్డ్ లు లేక అర్హత కోల్పోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి, బోనగిరి ఉపేందర్, మండల ఓబీసీ అధ్యక్షులు మల్యాల రాములు, మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, కేసముద్రం బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మంగిశెట్టి నాగయ్య, బచ్చు లక్ష్మి నారాయణ, బానోత్ సంపత్, జాటోత్ సురేష్, పోలేపల్లి సంపత్ రెడ్డి, బొల్లోజు వీరాచారి, చెల్లగోల వెంకటేష్, సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

**వి. జ్యోత్స్న వరంగల్ 2డిపో మేనేజర్**



ములుగు జిల్లా బ్యూరో : మే 5 ( పల్లె వెలుగు. ) శ్రీ మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో తేదీ 08/05/2025 నుండి 10/05/2025 వరకు జరుగుచున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజల రవాణా సౌకర్యార్థం ఏటూరు నాగారం నుండి మల్లూరు దేవస్థానం నకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా స్వామి వారి కళ్యాణం జరిగే రోజు తేదీ 12/05/2025 న మరియు నాగవెల్లి కార్యక్రమం జరిగే రోజు తేదీ16/05/2025 న బస్సుల సంఖ్యను పెంచి ప్రతి 20 నిమిషములకు ఒక బస్సు ను ఉదయం 7 గంటల నుండి నడపబడును.%స్త్ర కావున భక్తులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోగలరు

## పలు గ్రామాల్లో జైబాపు, జైభీమ్, జై సంవిదాన్ నిర్వహణ.




కేసముద్రం, మే 05(నంది పత్రిక):కేసముద్రం మండలం లోని అన్నారం, తాళ్లపూసపల్లి గ్రామాలలో సోమవారం ఏఐసిసి పిలుపు మేరకు జైబాపు, జైభీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ పిసిసి సభ్యులు గుగులోతు దశ్రు నాయక్ లు పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్వేషాలను రెచ్చగొట్టి కొన్ని వర్గాల మధ్య అసమానతలు స ృష్టించి, రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయడం పార్టీ లక్ష్యమన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం దాని విలువలు ఉండటానికి ఏఐసిసి అధ్యక్షులు, ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ అన్ని వర్గాలను, కులాలను, మతాలను గౌరవిస్తూ మహాత్మా గాంధీ సూార్తితో భారత దేశంలో అన్ని వర్గాలు కలిసి ఉండే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన ప్రజాస్వామ్య విలువలు, హక్కులు పరిరక్షించే విధంగా భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించే హక్కులను ప్రజలకు తెలియజేస్తూ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృఢ సంకల్పంతో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల, రైతుల సంక్షేమమే ప్రధానంగా, నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు ఇస్తూ ముందుకు పోతున్న క్రమంలో బిఆర్ఎస్ నాయకుల విమర్శలను గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్న వరి ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు రూ.5 వందలు బోనస్ ఇస్తున్నామని, సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ఎఫ్ సి ఐ కి పంపి దాని ద్వారా పేదలకు సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇచ్చిన ఘనత దేశంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, దేశ చరిత్రలో కుల గణన చేపట్టి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి అసెంబ్లీలో ప్రవేశపెట్టి గవర్నర్ కు పంపించడం జరిగిందన్నారు. మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీల వర్గీకరణ పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టి మూడు భాగాలుగా విభజించి 15 శాతం రిజర్వేషన్ అమలయ్యే విధంగా చట్టాన్ని చేసిన తొలి ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ పోరాట ఫలితమే, తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తీసుకున్న కుల గణనను రోల్ మోడల్ గా తీసుకొని దేశవ్యాప్త కులగణనను చేపట్టడానికి బిజెపి ప్రభుత్వం నిర?యం తీసుకోవడమే కాంగ్రెస్ విజయంగా భావిస్తున్నామని, కులగణనతోపాటు ఆర్థిక అంశాలను కూడా దానిలో చేర్చాలని డిమాండ్ చేశారు. అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ ఒక్కొక్కటిగా పథకాల అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ అథారిటీ మెంబర్ రావుల మురళి, మాజీ జడ్పీటిసి కదిర సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, జల్లే యాకాంబ్రం, గ్రామ పార్టీ అధ్యక్షులు ప ృథ్వీరాజ్, నరేటి కొమురయ్య, వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చిన్న వెంకన్న, కనుకుల రాంబాబు, మాజీ సర్పంచ్ దాసు, వాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com